


ఈ సంచికలో

★

YOUTH UNITE! FORWARD FOR LASTING PEACE
WORLD FEDERATION DEMOCRATIC YOUTH

బ వ రి 1948 :: ఆంధ్ర యువజన ఫెడరేషన్ మాసపత్రిక

ఆంధ్ర యువజన **నవయుగ** ఫెడరేషన్ మాస పత్రిక

సంపుటి 1 | 1948 ఫిబ్రవరి | సంచిక 12

★ సంపాదకీయం

జైత్రయాత్ర

— మునిపల్లె రాజు

ఓహోహో.. ఓహో...ఓహో...
దశదిశలే పక్కటిల్లె . నోహో...ఓహోయని
దక్షవసువు యజ్ఞశాల వీరభద్రుని
విలయ ఝంఝారవమై
హరజటాజూటాగ్ర రంగ
దివిజగంగ రక్తగంగ
అఖండ రక్తగంగ కలకలమై
కూలిన యెడదల కుప్పల్లో
ఒదిగిన "ఓల్కనోల" భయదసంగీతంబై
ప్రళయకాల శివశంఖారవమై
"లావా" హాహారవమై
ఘనగర్జారవ మొనరించిన దదిగదుగో
విలయదుందుభి మ్రోయించిన దదిగదుగో
వీర తెలింగాణా ! ఓహోహో.. ఓహో...ఓహోయని!!!

* * *

ఈ విప్లవకోలాహల రణభేరి
అజరామరమై విశాలాంధ్ర ప్రతిధ్వనించు !
ఈ లోహశృంఖల కంకణ ఫెటఫెటలే
తెలుగునాట యింటింటా మారుమ్రోగు !
అనంత మానవనిశ్శబ్దత నుత్తరించి
మా తండ్రుల గోరీలే వికటాట్టహాస మొనరింపగ
శతాబ్దుల నీడల్లో నిదురించిన
శిలలే చిగిర్చి తలలూపగ
నైజాం కబంధుడి లోకపుటంచు రాళ్లు
ఇంతై, అంతై, బ్రహ్మాండమై తామై
సమరగాన మొనరింపగ
ఈ చిట్టడవుల కూలిన మా తమ్ముల శోణితధారల
తడిసిన మా జెండా రెఫరెఫలాడగ
మహాక్రాంతి జాగృతమై
తెలంగాణా నేడొక నటరాజై
శతసహస్ర నిరంకుశ నిశాంతాల
పీడన మంత మొందించగ లేచిన దదిగదుగో !
ఓహోహో ..ఓహో . ఓహోహో...యని !!

* * *

ఓహోహో...నరరూప రాక్షసులారా,
ఓహోహో . యుద్ధరసాధి నేతల్లారా !
దోచుకు బ్రతికే దానవులారా !
వినండి ! వినండి – హంతకులారా !!!
మహా ఘనతవహించిన నవాబుల
విరిగిన నిరంకుశ సామ్రాజ్యపు నీడలేని రూపాలమీద
రూపరహిత మృత్యు జిహ్వాగ్రాలమీద
మీ అనంత శిథిల సైకతశ్రేణులపై
వెలిగిన రుధిరజ్యోతుల కోలాహలాలు వినండి !
వినండి దానవులారా – వినండి నిజాం పండల్లారా !
ఈ ఖాండవాగ్ని వుత్పాతంలో
కన్నీరిడని అక్షౌహిణుల
నవజీవన వసంతోత్సవ కోలాహలమదిగో
మీ మరతుపాకుల మ్రోతలచీల్చుక వచ్చినదదిగదుగో...

* * *

అవు నవును —
కూలీలే.. కూలినవాళ్ళే
కుంగినవాళ్ళే... చెమటోడ్చేవాళ్ళే...
"చచ్చిన" వాళ్ళే...నవపతాక నెత్తారు !
లేచారు...మృత్యుంజయులై లేచారు !
రుద్రులై వురికారు...దుమ్మునుండి – ధూళినుండి

(మిగతా 5 వ పేజీలో)


ముఖచిత్రం : 1946 దేహదార్ఢ్య పోటీలలో గెలుపొందిన అమెరికన్ యువకుడు.

ఆరోగ్యాభివృద్ధికి ఆసనాలు

శీర్ష, భుజంగ, ఉడ్యాన

[నవయుగ సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు సంచికలలో ఆసనములనుగురించి శ్రీ వెంకటేశ్వరరావుగారిచే వ్రాయబడిన వ్యాసములపై పలువురు తమ తమ సందేహములను, విమర్శలను; సలహాలను అందజేసియుండిరి. విమర్శలకు, అనుమానములకు సమాధానముగా శ్రీ కోన వెంకటేశ్వరరావుగారిచే రచించిన యీ వ్యాసమును ప్రచురిస్తున్నాము. సంపాదకుడు]

మన శరీరమునందు జరుగు రక్తప్రసరణము: వాయుప్రసరణము; జీర్ణక్రియ; బహిష్కరణక్రియ: నరముల సంచలనము మొదలగు సర్వవ్యాపారములయందును ఎండోక్రైన్ లేక నాళికా రహిత గ్రంథులయొక్క ప్రభావము అతి ప్రాముఖ్యతచెందినది. ఈ గ్రంథులు అంతర్ద్రవములు గలవై రక్తప్రవాహముతో సన్నిహిత సంబంధం కలిగియుండును. ఇవి శరీరమందు వేరువేరుచోట్ల గలవు. థైరాయిడ్; పేరాథైరాయిడ్ గ్రంథులు మెడయందును. పీనియల్, పిట్యూటరీ గ్రంథులు వరుసగా మెదడు నందునూ; మెదడుయొక్క మూలమందునూ ఎడ్రినాల్సుగ్రంథులు మూత్రపిండముల పైభాగమందును, స్త్రీలయందు అండాశయ గ్రంథులు పొత్తికడుపు నందును, పురుషులయందు సంతాన వర్ధకములైన బీజములను తయారుచేయు గ్రంథులు అండకోశమునందును గలవు. మొత్తంమీద ఈగ్రంథుల యొక్క ప్రభావము శరీరమందంతటను ముఖ్యముగా నరముల వ్యాపారములం దెక్కుడుగాను గన్పడును. ఈగ్రంథులలో ఏదేని ఒక గ్రంథియొక్క అంతర్ద్రవములు ఊరుటలో లోపము సంభవించినయెడల వెంట వెంటనే శరీరమునం దనేక విపరీతమగు మార్పులు సంభవించును. స్త్రీలయందలి అండాశయపు గ్రంథుల లోపల ఏ కారణముచేనైన తమ అంతర్ద్రవములు ఊరుట ఆగిపోయినయెడల వెంటనే బహిస్థు ఆగిపోవుట; దానివలన తలతిరుగుట; అధికోద్రేకము: అలసట; పాదములు, చేతులు చల్లనగుట మొదలగువ్యాధులు దాపురించును. అటులనే శరీర వ్యాపారములపై విపరీత ప్రభావముగల థైరాయిడ్ గ్రంథి సరిగా పనిచేయని యెడల, ఎండుకొని పోవుట, వెండ్రుకలు తెల్లనగుట; గోళ్ళు పగులునట్టి స్వభావము, ధమనులు చిక్కిపోయి రక్త ప్రసరణం సరిగా జరుగకుండుట, ముఖం ముడుతలు పడటం, గుండె, మెదడు కూడా బలహీనపడటం సంభవిస్తుంది. అయితే ఆసనములు ఈ గ్రంథులన్నిటినీ సరియైన ఆరోగ్య స్థితియందుంచి, వీటికి పుష్కలముగా రక్తమును సప్లయిచేయుటద్వారా సక్రమంగా పనిచేయించుట కెంతయో తోడ్పడును. థైరాయిడ్; పేరాథైరాయిడ్ గ్రంథులను, సర్వాంగ, మత్స్యాసనములును; పిట్యూటరీ, పీనియల్ గ్రంథులను శీర్షాసన



ఉడ్యాన ఆసనము : పిల్చొని వేయు విధము.

ఎలా తోడ్పడతాయి?

ఆసనముల వివరణ


శ్రీ కోన వెంకటేశ్వరరావు

[అనేకమంది పాఠకులు ఆసనములను గూర్చిన వివరములకు, సందేహాములకు 'నవయుగ' కార్యాలయమునకు జాబులు వ్రాయుచున్నారు. అట్టి మిత్రులు శ్రీ కోన వెంకటేశ్వరరావుగారు, ఐ. యల్. టి. డి. కంపెనీ, పర్చూరు. బాపట్లతాలూకా – గుంటూరుజిల్లా – గారితో నేరుగా సంబంధము నేర్పరచుకో గోరుతాము. —— సంపాదకుడు]

మును; స్త్రీపురుషుల అండాశయ; అండకోశపుగ్రంధులను సర్వాంగ ఆసనము ఉద్యాన నౌలీ బంధము లను సరియైన ఆరోగ్యస్థితియం దుంచుటకు తోడ్పడును.

శీర్షాసనముయొక్క ప్రాముఖ్యత

ఈ ఆసనముయొక్క ప్రత్యేక ప్రాముఖ్యత వర్ణించుట కలవి గానిది. సాధారణముగా మానవునియొక్క సర్వవ్యాపారముల కును మెదడే కారణభూతమైనది. ఈ మెదడునందే మానవశరీరము నందు ప్రతి చిన్నభాగముతోను సంబంధము కల్గి, వలవలె అల్లబడియున్న నాడీమండలము ప్రత్యక్షసంబంధముకల్గియున్నది. శరీరంలోజరుగు సర్వవ్యాపారము లలో ఈ నాడులకుగల ప్రభావ మింతింతకాదు. మన ఆజ్ఞలతో నిమిత్తములేకుండ శరీరములో స్వతంత్రముగా జరుగు వ్యాపారములు అనగా కాలేయము, పైత్య రసమును తయారు చేయడం; వృక్కకము, మధుర రసమును తయారుచేయడం, ఊపిరి తిత్తులకు సంబంధించిన కండరముల సంచలనం; హృదయం కొట్టుకోవడం మొదలగున వన్నియు యీ నాడులకు సంబంధించి



ఉద్యాన ఆసనము ; కూర్చొని వేయు విధము.

యున్నవి. కావున యీ నాడుల కెంత ప్రాధాన్యతగలదో సులభంగా తెలుసుకోవచ్చును. శీర్షాసనము చేయునప్పుడు శరీరము తలక్రిందులుగానుండును. అపుడు మెదడునకును; యీ నాడీకేంద్రమునకును పుష్కలముగా రక్తం అందజేయబడును. తద్వారా నాడులన్నియు సరియైన ఆరోగ్య స్థితియందుంచబడును ఇంకను మెదడునందు కేంద్రస్థానములు గల నయనేంద్రియము; ఘ్రాణేంద్రియము ; శ్రోత్రేంద్రియము ; జిహ్వేంద్రియములు. శీర్షాసనము వలన ఎంతయో ప్రయోజనమును పొందును. జీర్ణాశయపు అవయవములు కూడా శీర్షాసనమువలన పెక్కు లాభములు పొందును. ఎట్లనగా శరీరము తలక్రిందులుగానున్నప్పుడు జీర్ణావయవముల యందలి కండరములలోని మలిన రక్తము అతిత్వరగా గుండెకును; అచ్చటినుండి ఊపిరితిత్తులకును కొనిపోబడును. ఏదేని ఒక అవయము తన యందలి మలిన రక్తమును త్వరత్వరగా పంపివేసినచో అచ్చటికి పరిశుభ్రమైన క్రొత్త రక్తము వచ్చిచేరును. అటులనే జీర్ణావయవములు తమ యందలి చెడురక్తమును త్వరగా పంపివేసి ఎఱ్ఱని పరిశుభ్రరక్త

వీరగాథ

అమరజీవి మఖ్బూల్ షెర్వానీ

కాశ్మీర్‌లోని ముఖ్యపట్టణాల్లో బారాముల ఒకటి. ఇదొక వర్తకకేంద్రం. 14 వేలు జనాభా. కాశ్మీర్‌పైకి వచ్చిన రాక్షస అఫ్రిదీల పాదాక్రాంతమై సర్వనాశనమైంది, 125 మహమ్మదీయుల ఇండ్లు, 70 హిందువుల ఇండ్లు సర్వనాశనం చేయబడ్డాయి ఈ రాక్షసులు హిందూ ముస్లిం భేదంలేకుండా దోచుకొన్నారు. ఒక్క పుల్ల కూడా వదలకుండా పట్టణసంపద నంతా 280 లారీలలో తోలుకొని పోయారంటే ఎంత విచ్చలవిడిగా దోచుకొన్నారో బోధపడుతుంది. వేలాది శవాలు యీనాటికీ జీలంనదిలో వాలలాడుతున్నాయంటే ఎంతదుర్మార్గం జరిగిందో ఆలోచించండి. ఆ బారాముల రక్షణలో ప్రాణాలర్పించిన అమరజీవిగాథే యిది రష్యా జర్మనీయుద్ధంలో 'వీరటాన్యా' కథ చదువుకొన్నాం, మరపురానిగాథ అలాంటిదే యీ బారాముల రక్షణకు ప్రాణా లర్పించిన వీర యోధుడు 'షెర్వానీ' గాథ

కాశ్మీరులోని నిరంకుశపాలనను అమితంగా ద్వేషించేవాడు. కాని కాశ్మీర్‌ను, పుట్టి పెరిగిన గడ్డగా ప్రేమించేవాడు. నిరంకుశ పాలనపై ద్వేషం, మాతృభూమిపై ప్రేమయే యీయనను జాతీయమహాసభలోకి ఆకర్షించింది. వేలాది జాతీయమహాసభ నాయకుల వలెనే మనషెర్వానీకూడ యీనిరంకుశ పాలకుల నిర్బంధాలన్నింటికీ గురయ్యాడు.

కాశ్మీర్ ప్రజలు షేక్ అబ్దుల్లా ఆజ్ఞలను శిరసావహించినట్లే మన షెర్వానీ ఆజ్ఞలను బారాముల ప్రజలు శిరసావహిస్తారు జాతీయ మహాసభ నాయకులంతా జైళ్ళలో మ్రగ్గుతున్నారు. అగస్టు 15తో భారతదేశం సర్వస్వతంత్ర మయింది. సంస్థానాలనుకూడ స్వతంత్రులుగా ప్రకటించింది బ్రిటిష్‌ప్రభుత్వం. భారతదేశమంతటిలోకి కాశ్మీర్ ప్రధానపాత్ర వహించింది, సోవియట్ రష్యా, టిబెట్, ఇండియన్ యూనియన్, పాకిస్థాన్, లకు మధ్యలోవుంది. ఇన్నిటికి కేంద్రమైన కాశ్మీర్‌ను తమ క్రిందకు తెచ్చుకోవాలనేదే బ్రిటిష్ కుట్ర పాకిస్థాన్‌లో జేర్చితే తమ యిష్టమొచ్చినట్లు ఆడ పీలవుతుందేమోనని ప్లాను వేసింది ...మహారాజుకు. దమ్ములేకపోయాయి. అటుఇటు తటపటాయిస్తున్నాడు ఆలస్యం చేస్తున్నాడని ఇంతలోనే పాకిస్థాన్, రహదార్లు బందుచేసింది .... అల్లరి మూకలను రెచ్చగొట్టింది. మహారాజుకు గత్యంతరంలేకపోయింది. షేక్‌అబ్దుల్లాకు ప్రభుత్వాన్నిచ్చి పారిపోయాడు .... క్విట్ కాశ్మీర్ ఉద్యమంలో అరెస్టయిన మన షెర్వానీకూడ విడుదలయ్యాడు.

అల్లరి మూకలను అణచుటకు ఇండియన్ యూనియన్‌ను సేనలనుపంపమన్నాడుఅబ్దుల్లా వెంటనే సేనలు వచ్చాయి. అకొండల మయమయిన కాశ్మీర్‌లో దారిడొంకలు తెలియడం అంత సులభంగాదు. దండులు కప్పిస్తే తరిమివేయగల్గుతారు. ఆ దారులు చూపడానికి స్థానికులైతే ఎంతో తోడ్పడతారు. ఇలాంటి మార్గదర్శకుల మీదనే విజయం ఆధారపడి వుంటుంది బారాములాకు మార్గం చూపే వారుంటే ఒక్కదెబ్బతో దండులను తరిమేసి పట్టణాన్నిపట్టుకోగలరు. దారి చూపడమేకాదు ధైర్యం పట్టుదల అన్నీ వుండాలి. ఈ పనికి మన షెర్వానీకన్నా మిన్నయెవరు? ఈ విషయాల్లో ఎంతో అనుభవముంది. దార్లన్నీ తెలుసు. అనేక ఢక్కామొక్కీలు తిన్నాడు. 'కాశ్మీర్ సింహం' ఆజ్ఞ యివ్వడమే తడవుగా శిరసావహించాడు.

ఒకనాటి రాత్రి మోటార్‌సైకిల్ తీసికొని పయనమయ్యాడు బారాములాలోని దుండగుల గుట్టు తెలుసుకుందామని. మార్గమధ్యంలో సైకిల్ చెడింది చూస్తున్నాడు ... ఇంతలోనే వచ్చారు ఆ నరరూప రాక్షసులు. చేతులు విరిచికట్టి తీసుకెళ్ళారు బారాములాలోకి. అంతకుముందు మహారాజా ఉద్యోగులుగా ఉన్నవాళ్ళంతా నేడు దేశద్రోహులుగా తయారయ్యారు. వీళ్ళకు షెర్వానీ సంగతి బాగా తెలుసు ఏంకొంప మునుగుతుందోననే భయమేగాని, పట్టుకొన్నారని సంతోషంలేదు. షెర్వానీ నుండి సంగతులు రాబట్టుకోడానికి నాజీపద్ధతులన్నీ అవలంబించారు.

ఒక సినిమాహాలువద్ద బహిరంగ స్థలంలో రెండు స్థంభాలకు విరిచికట్టారు. 'మాకెదురు తిరిగితే యిదే శిక్ష' అని అందరూ అను

ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా పాకిస్తాన్‌లోచేరేకానేందుకు కాబోలు యీ రాక్షసులు జనాన్ని

పోగుజేశారు. కాశ్మీర్ స్వాతంత్ర్యం కోసం, కాదు, కాదు భారత స్వాతంత్ర్యం కోసమే నానాహింసలకు గురిఅయ్యాడు మన షెర్వానీ. కొరడాతెట్టి కొడుతూ జాతీయ 'మహాసభ నశించాలి', 'కాశ్మీర్ సింహం నశించాలన'మని నానాహింసలు పెడుతోంటే చలించలా. ఆ మృగాలకేమి తెలుసు దేశభక్తి అంటే !

వాటికి జవాబుగా షెర్వాని, "సందుల్లారా! గుర్తుపెట్టుకోండి! కాశ్మీర్ సింహం వస్తోంది. మీరోజులు దగ్గరపడ్డాయి, ఇక రెండురోజులే మీబ్రతుకు బారాముల వదిలిపొండి!" అని గర్జించాడు ఎంతో బాధతో. వెంటనే తుపాకి పేలింది ..ఒకటి. రెండు నాలుగు. . ఎనిమిది....పది... పద్నాలుగు గుండ్లుదూసుకొని పోయాయి ఇదిచాలకకాబోలు ముక్కుకోసివేశారు శవాన్ని తీసికెళ్ళి ప్రక్కనున్న చెట్టుకు వేలాడ గట్టారు "ఇదొక ద్రోహిశవం పేరు షెర్వానీ. ద్రోహులందరికిదే శిక్ష" అని ఒక అట్టపైవ్రాసి దానిని షెర్వానీ నుదుటిపై మేకుతో కొట్టారా నాజీలు

షెర్వానీ శరీరంమాత్రం పోయింది. కాని షెర్వానీ అమరజీవి.

షెర్వానీ మాటలు ప్రతిధ్వనించాయి, 48 గంటల్లోనే కాశ్మీర్ సింహం, ఇండియన్ యూనియన్ సేనతో బారాముల ప్రవేశించాడు. ద్రోహులకు బుద్ధిచెప్పాడు, దుండగీడులు కాలికి బుద్ధిచెప్పారు సైనికులు వెంటనే వేలాడుతున్న షెర్వానీవద్దకు వచ్చారు. గౌరవసూచకంగా మోకరిల్లారు శవాన్ని తీసుకొచ్చి జుమ్మామసీద్‌లో పెట్టారు.

షెర్వానీ స్మారకచిహ్నంగా బహిరంగసభ జరిపారు, ఆనాటినుండి ఇంటింటా మఖ్బూల్ షెర్వాని అమరగాథ ప్రతి ధ్వనించుతోంది. బారాములాపేరు 'మఖ్బూలాబాద్'గా మారిపోయింది, షెర్వానీ విగ్రహం తలెత్తి నడి బజారులో నిలబడ బోతోంది

ప్రతి కాశ్మీర్‌వాసి హృదయంలో అమరజీవి మఖ్బూల్ షెర్వానీపేరు హత్తుకుపోయింది. ఇంటింటా ప్రతిధ్వనిస్తోంది. షెర్వానీ జిందాబాద్! కాశ్మీర్ సింహం జిందాబాద్!

(పీపుల్సుఏజ్ పత్రికనుండి)

స్వేచ్ఛారాజ్యమంటే యిదేనా?

డాలరురాజ్యంలో సోవియట్‌పౌరుని అనుభవాలు

మాటడ న్యూఆర్లియన్సు (అమెరికాలోని లూయిసియానా రాష్ట్రంలోనిది) లో ఆగగానే పట్టణాన్ని చూడటానికని బయలుదేరాము. మొదటిబస్సు స్టాండింగు కనపడగానే ఆగాం. అక్కడున్న బెంచీలమీద కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నాం. కొద్దినిముషాలయిన తరువాత అటునుంచిపోయే జనము మావంక ఆశ్చర్యంగా చూస్తుండడం గమనించాను ఇంతలోనే పోలీసొకడు యెగాదిగా చూసుకుంటూ మాదగ్గరకొచ్చి నిలబడ్డాడు మాకు భయంవేసింది. మేము యేం తప్పుచేశామా? అని ఆలోచించసాగాం మాప్రక్కనే ఒకనీగ్రో చాలసేపు నిలబడి తటపటాయించుతూ మేం కూర్చున్న బెంచీమీద చివరిభాగంలో కూర్చున్నాడు. "యేమిటిది? అందరూ మావంక యెందుకలా చూస్తున్నారు?" అని ఆ నీగ్రోనడిగాము. పోలీసువాడు మాదగ్గరున్నంతసేపు ఆయనేమీ జవాబియ్యలేదు. పోలీసు వెళ్ళిపోగానే "యీబెంచీలక్రిందవ్రాసింది చదివినట్లయితే మీరు యీ బెంచీమీద కూర్చుని వుండేవారు కారు" అని ఆయన అన్నాడు వెంటనే అక్కడేమి వ్రాసివుందో అని అటు తిరిగాము "రంగుజాతులవారికి మాత్రమే" అని వ్రాసివుంది. ఇది సంభవమేనా? మేం చూసేది కలా నిజమా? కొద్దిఅడుగుల దూరంగా మంచిబెంచీ ఒకటుంది. దానిమీద "తెల్లజాతులవారికి మాత్రమే" అని వ్రాసివుంది.

ఇంతలోనే బస్సువచ్చింది. లోనికెక్కాం. ప్రయాణీకు డొకాయన చిరునవ్వు నవ్వుతూ ఖాళీగావున్న సీట్లవంక చూపించాడు. సీట్లు ఖాళీగావున్నాయి ఇద్దరు స్త్రీలు మరో పురుషుడు,—ముగ్గురూ నీగ్రోలే, ప్రక్కన నిలబడివున్నారు. వాళ్ళొకవేళ దిగిపోతున్నారేమో ననుకుని సమాధాన పరుచుకుని మేం కూర్చున్నాం. కారు ఆగింది కాని ఆ నీగ్రోలెవరూ దిగలేదు ఆ నిలబడ్డ నీగ్రోస్త్రీలలో ఒకామె పిల్లనుకూడ యెత్తుకుని నిలబడివుంది. మేం కొంచెం బాధపడ్డాము. సోవియట్‌లో తల్లులను గౌరవించడానికలవాటుబడ్డ మేము లేచినిలబడి ఆ నీగ్రో ముదుసలులను కూర్చోమని సీట్లు యిచ్చాం. వారు మావంక ఆశ్చర్యంగా చూస్తూ కూర్చున్నారు.

కారు ఆగగానే మేముదిగాము మావెనుకనే మేము సీటుయిచ్చిననీగ్రో ఒకాయాన దిగివస్తున్నాడు. మొదట్లో ఆయనకుకూడ పనుండి దిగివస్తున్నా డనుకున్నాము కాని యెన్నిసార్లు చూసినాఆయనమావెనుకే నడుస్తుండడం వల్ల మావెంట వస్తున్నాడని నిశ్చయించుకున్నాం.

"మీ కేమన్నా కావాలా?" అని అడిగాను.

"అదగాదండీ దొరగారూ, మీ ప్రవర్తనంతా చూస్తే మీరు విదేశీయులాగున్నారండీ".

"మేం దొరలంగాదని" ఖచ్చితంగా సమాధానమిచ్చాం

"మీరు విదేశీయులు కాదండీ?"

"మేము విదేశీయులమే. కాని 'దొరలం' కాదు మేము సోవియట్ పౌరులం" అని విరగబడి నవ్వాం

ఆ నీగ్రోముఖం వికసించింది. "సోవియట్!, సోవియట్టా! " అన్నాడు ఆ ఒక్కమాట విన్నంతనే మా "వింత" ప్రవర్తనంతా ఆయన కర్థమయింది మేము అమెరికాలో నల్లరంగువారెంత "స్వేఛ్చను", సమానతను" అనుభవించుతున్నదీ కళ్ళారా చూసీ అర్థం చేసుకోగలిగాం.

—— యల్. యవ్‌జన్‌మావ్.

జైత్రయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

వెలిసిన తెలుగు వేగుజుక్కలై...
అమరులై...అజేయులై . అమేయులై...
నిరాసల గొలుసుల త్రెంపారు!
ఏనాడో...ఎవరో...నిర్మించిన
మా కన్నీటి కాసారాలకు..
ఈనాడిక తెగినవి చెలియలికట్టలు!
ద్రోహుల్లారా! కాచుకోండి
పేదరైతు జైత్రయాత్ర!!
ఇది తెలంగాణా జైత్రయాత్ర!!!
మీ గూండాల గోరీరాళ్ళకు
నిపుణంగా నునుపులు చెక్కేందుకు
వుచితంగా పనిజేసే చక్కని శిల్పులు - అరుగరుగో...
జైత్రయాత్ర నధిగమించి వస్తున్నారరుగరుగో!!
కొండమూల గుట్టబయట...
చెట్టువెనుక పుట్టక్రింద...
నైజాం నాజీలకు స్వాగత మర్పించేందుకు
గెరిల్లాల జైత్రయాత్ర...అదుగో...అదిగో!
విశ్వరూప సందర్శన మిచ్చెదరిక కాచుకోండి!
నరహంతకులారా! కాచుకోండి!!

పోరాటాలన్నీ ముందే వున్నాయి!

విద్యార్థుల ముందున్న కర్తవ్యం

అరుణ్ బోసు

ఆగస్టు 15 గడచిపోయి అప్పుడే ఐదు మాసాలయింది అధికారంకాస్తా భారతీయుల పరం చేస్తామని యేడాదిక్రితం ప్రకటించిన నాటినుండి ఒక క్రొత్తనినాదం అన్ని దిక్కుల నుండి వినిపిస్తూవచ్చింది. ఇకనుండి విద్యార్థి వుద్యమం తన పోరాటస్థాయిని కొంత సడలించవచ్చునీ, అసలు రాజకీయాలతో నిమిత్తం లేకుండా విద్యార్థి ఉద్యమాన్ని వైజ్ఞానికంగా అభివృద్ధిచేసుకుంటూ పోతే చాలనీ, కొంత మంది అభిప్రాయా లివ్వటం, తీర్మానాలు కూడ చేయడంజరిగింది ఇంతకాలం నుండి మనం బలపర్చుతూవచ్చిన నాయకులే అధి రంలోకి వచ్చారు. కాన యిక మనం పోరాడ వలసిం గేమీలేదు, విధేయులుగా వుండవచ్చు అనే ధోరణికూడా ప్రబలింది ఆజాద్ హింద్ ఫౌజు నాయకుల విడుదలకొరకు, నావికుల తిరుగుబాటు, పోష్టలునమ్మె మొదలగు సందర్భాల్లో ప్రదర్శింపబడిన విద్యార్థుల వీరోచిత పాత్రను ఆనాడు గర్జించినవారంతా యీనాడు యిక విద్యార్థులు ప్రదర్శనలకు స్వస్తిచెప్పి శాంతంగా జీవించవచ్చని అంటున్నారు.

పోరాటసంస్థ

ఈ తియ్యటి సూక్తులకు మనం యెరగాకుండడం అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ యొక్క ఘనతఅనేచెప్పాలి సామ్రాజ్యవాదం యొక్క ఆఖరుయత్నాలను భగ్నంచేయుటకు దాని యేజంట్లయిన సంస్థానాధిపతుల, జమీందారుల, బ్రిటిషు మిలిటరీ అధికార్ల పెత్తనం సమూలంగా నాశనం గావించుటకు, పునర్నిర్మాణ కార్యక్రమం, ప్రజాతంత్ర రాజ్యాంగం వేపుకు బాటను సుగమం చేయు వరకు విద్యార్థులు ప్రజానీకం కలసి మునుపటి కంటె నేడు దీక్షతో పోరాటవలసియుంటుందని మనం నిర్మొగమాటంగా చెప్పాము తమ కింకా యెక్కువ విద్యావసతులు కల్పింపబడే వరకు, రాజకీయ స్వాతంత్ర్యం కొరకు పోరి తీరాలన్నాము మతఛాందసాన్ని రూపుమాపేందుకు, కార్మిక కర్షక ప్రజానీకంయొక్క కోర్కెలు నిరాకరిస్తూ తెగబలుస్తూన్న భూఖామందుల, అధికలాభాపరుల ఆటకట్టించేందుకు విద్యార్థులు ప్రజానీకంతోకూడ చేతులు కల్పాలని హెచ్చరించాము నిరంకుశ సంస్థానాధిపతులకు వ్యతిరేకంగా జరుగుతూన్న సంస్థాన ప్రజాపోరాటాలలో మనం వీరోచిత పాత్రను ప్రదర్శించవలసిందని చాటాము

ఆగస్టు 15న 'హిందూ ముస్లిం ఏక్‌హో' దొంగవ్యాపారం నశించాలి, లంచగొండి వుద్యోగులను వురితియ్యాలి, అంటూ లక్షలాది ప్రజానీకం బొంబాయి, కలకత్తా, ఢిల్లీనగరాల్లో ప్రదర్శించడం మనం చూచాం తమ శత్రువులకు ప్రజలు హెచ్చరిక యిచ్చారన్నమాట విద్యార్థి వుద్యమాన్ని పోరాట స్థాయిలోనే వుంచడంలో మనం సరిగానే ప్రవర్తించామని ఋజువయిందన్నమాట

తర్వాత జరిగిన ఘటనలను పరిశీలించండి ఆగస్టు 15 నాటి వినాదాలు యింకా వినిపించుతూనే వున్నాయి. అప్పుడే అభివృద్ధి నిరోధక శక్తులు తమపనికి వుద్యుక్తమయ్యాయి. సంస్థానాధిపతులు, మిల్లు యజమానులు వారి గూండాలు మత కల్లోలాలు ప్రారంభించారు. పెద్దయెత్తున రక్తప్రవాహం పారింప జేశారు. ఈ మతకలహాలను అరికట్టేందుకు నడుం బిగించిన నెహ్రూ ప్రభుత్వాన్ని కూలద్రోయాలని ప్రయత్నించ సాగారు తుదకు పోలీసు మిలిటరీ అధికార్లు యెందరో యీ దుష్టశక్తులకు చేయూత యిచ్చారు. ఇంతకాలంనుండి బ్రిటిషు ప్రభుత్వ గులాములుగా ఉండినవాళ్ళు, మితవాద నాయకులు-అంతా ప్రజాతంత్ర శక్తులకే విరుద్ధంగా నడచారు ఇలాంటి పరిస్థితుల్లో 46 నవంబరులోనూ, నావికుల తిరుగుబాటులోనూ విద్యార్థులు యేవిధంగా ప్రదర్శించారో మరల అట్టి వీరోచిత పాత్రనే మన విద్యార్థిలోకం కలకత్తా, ఢిల్లీ మొదలగు పట్టణాల్లో ప్రదర్శించింది. నిరాయుధులైన విద్యార్థులు కలకత్తా నగర వీధులలో సాయుధులైన గూండాల ఆటకట్టించేందుకు ముందుకురికారు. ఈ మతకల్లోలానికి వ్యతిరేకంగా ఢిల్లీ నగరంలో విద్యార్థికాంగ్రెసు, విద్యార్థి ఫెడరేషను చేతులు కలిపాయి

కాశ్మీర్, నైజాం, మైసూరు మొదలగు సంస్థానాల్లో సయితం సామ్రాజ్యవ్యతిరేక శక్తులతో విద్యార్థిలోకం చేతులుకలిపింది మహారాజుల, నవాబుల, కోటీశ్వరుల పన్నాగాలకు వ్యతిరేకంగా యీమారణ జ్వాలను ఆర్పకృషి చేసింది ఏమైనప్పటికీ మన జాతీయ నాయకత్వం కేవలం పోలీసుల, మిలటరీ అధికార్ల సాయంతో అధికారం సాగించడం దుస్సాధ్యమన్న విషయం ఋజువయింది. లక్షలాది ప్రజానీకం కదిలిందా శాంతియేర్పడుతుంది, ఆత్మవిశ్వాసం హెచ్చుతుందన్నది విదితం పూర్వంలో వలెనే మరల విద్యార్థిలోకం ఆశాజ్యోతిగా కన్పించింది. ముందుకు సాగిపోతూ తన దేశభక్తిని చాటసాగింది

కాని విద్యార్థులు కనపరచిన యీవీరోచిత పాత్రకు అధికారాల్లో వున్న మంత్రిపుంగవులిచ్చిన బహుమతులేవో కాస్త చూద్దాం. దేశమంతటా విద్యార్థుల జీతాలు హెచ్చించబడ్డాయి. అంటే దీని అర్థం ఏమిటి? బ్రిటిషు ప్రభుత్వ హయాంలో ఎవరికైతే విద్యావసతులు నిరాకరించబడ్డాయో అట్టికూలీల, రైతుల, యితర పేదజనుల బిడ్డలకు యీనాడైనా విద్యావికాసాలు యివ్వవచ్చు అన్న ఆశలు అడుగంటాయన్నమాట అంతేకాదు ఇప్పుడు విద్యార్థులుగా వున్నవారుసయితం యికముందు స్కూళ్ళనుండి కాలేజీలనుండి బయటికి గెంటివేయబడతారు ఎన్నడూ వూహించవంతగా ధరలు, జీవిత ప్రమాణం ఆకాశానికంటుకుంటూ పోతున్నాయిగాన యింకెంతోమంది వీధుల్లో తిరగాల్సి వస్తుదన్న మాటేగా.

అసలు ఆగస్టు 15 కు కొన్నిమాసాల క్రితంనుండి కూడ జీతాల తగ్గింపుకొరకు విద్యార్థిలోకం ఆందోళనచేస్తూ వచ్చింది.

నూతనంగా యేర్పడ్డ మంత్రివర్గాలకు చీకాకు కల్పించడం మంచిదికాదన్న ధోరణితో ఇంత కాలం ప్రత్యక్షపోరాటానికి పూనుకోనేలేదు. యావత్ప్రజానీకం మన కోర్కెలను బల పర్చుతూ వచ్చింది. మనం విరామం లేకుండా యింతవరకూ మహజర్లు పెట్టుకుంటూవచ్చాం ఆగస్టు 15 తర్వాతయినా మన కోర్కెలు యీడేరుతాయని గట్టి ఓపికతో పనిచేస్తూ వచ్చాం.

దురదృష్టవశాత్తు విద్యాలయాధికార్లు, మంత్రులు, ప్రభుత్వాధికార్లు అంతా మన యీ "వేచి చూద్దాం" అన్న పాలసీని మన బల హీనతగా లెక్కగట్టుకున్నారు మనలో పటుత్వమింకా వుందో లేదో అక్కడక్కడా పరీక్షించే స్థితికికూడ తయారయ్యారు. ఇంతకుముందు బ్రిటిషు గవర్నర్లు, విద్యాశాఖ డైరెక్టర్లు యేవిధంగా దబాయించేవారో వీరు కూడ విద్యార్థులను దబాయించసాగారు విద్యార్థులు ప్రభుత్వాన్ని స్తంభింపచేయ చూస్తున్నారని నిందలు మోపుతూ, విద్యాలయాలనే మూసివేస్తామంటూ బుకాయించడం, విద్యార్థులు కాళ్ళబేరానికి వస్తారనుకోడం జరిగింది అంటే వీరిమతి తిరిగి పోయిందన్నమాట

ఓర్పుకుకూడ హద్దుందికదా ! ఇక లాభం లేదని విసిగి వేసారి జీతాల హెచ్చింపుకు అసమ్మతిగా యు పి. లో రాష్ట్రవ్యాపితంగా విద్యార్థులు సమ్మె చేశారు విద్యార్థులను అణచివేయడానికే తనకధికారం వచ్చిందన్నట్లుగా అక్కడి విద్యాశాఖామంత్రి సంపూర్ణానందగారు ప్రవర్తించారు విద్యార్థుల పైకి విచ్చలవిడిగా పోలీసులను వదిలింది ప్రభుత్వం. విద్యార్థులపై లాఠీచార్జీలు, కాల్పులు జరిగాయి. కొంతమందిని జైలుకు పంపారు. కొంతమందివిద్యార్థుల రేషనుకార్డులు సహితం లాక్కున్నారు. జెయిలుగోడలమధ్య సహితం పోలీసులు విద్యార్థుల్ని కొట్టారు. సామ్రాజ్యవాద ప్రభుత్వం అమలుపర్చిన ప్రతి నీచమైన పద్ధతినీ యీ ప్రభుత్వమూ అమలుజరిపింది. అంతేకాక యీ విద్యార్థిసమ్మెలు యు. పి. లో మతకలహాలకు దారితీస్తాయనికూడ ప్రభుత్వం నీచారోపణచేసింది. కాని విద్యార్థులు ప్రత్యక్ష పోరాటాలు చేసిన రోజుల్లో మతకలహాలు మచ్చుకైనా రాలేదన్నదానికి యీ బుద్ధిమంతులు యే సమాధానమూ యివ్వలేక పోయారు.

పగ సాధింపు

యు. పి. పోరాట మింకా అంతంకాలేదు. పెద్దయెత్తున విద్యార్థులపై శిక్షణచర్యలంటూ అమలుపర్చి పగ సాధింప పూనుకొంది ప్రభుత్వం. కాని మరల రెండవ టరంలో విద్యామంత్రి తన ధోరణి మార్చుకోనిపక్షంలో విద్యార్థులు పోరాడి తీరుతారు. యు పి. మంత్రులు చూపిన మార్గమే యితర రాష్ట్రాల్లో కూడ అమలుపర్చుతున్నారు ఒక్క మధ్య రాష్ట్రాల్లోమాత్రం జీతాలసమస్యను పరిష్కరించి గౌరవనీయమైన పంథా తొక్కారు. కాని తక్కిన అన్ని రాష్ట్రాలలోనూ ప్రభుత్వాధికార్లు, మంత్రిపుంగవులూ కూడ విద్యార్థులతో పోరాటానికే తయారౌతున్నారు. విద్యాలయాల్లో సమ్మెలు, ప్రదర్శనలు జరుగుతుంటే



రచయిత

యేవిధమైన చర్యలు తీసుకోవలసి యుంటుందో తెలియపర్చుతూ మద్రాసు ప్రభుత్వం పోలీసులకు, మేజిస్ట్రేట్లకు తాఖీదులు పంపింది. అలాంటి సందర్భాలలో చట్టవ్యతిరేకచర్య లవలంబించే పక్షాన యితరనేరస్తుల వలెనే విద్యార్థులనుకూడ శిక్షించాలని సూచించింది ఇట్టి చట్టవ్యతిరేక చర్యలు స్కూళ్లు, కాలేజీల ఆవరణల్లో కాకుండా బయటజరిగే పక్షంలో విద్యాలయాధికార్ల అనుమతి అవసరం లేకుండానే పోలీసుగానీ, మేజిస్ట్రేట్లుగానీ తగుచర్య తీసుకోవచ్చుట—ఏ తరగతులకు చెందిన స్కూళ్ళు, కాలేజీల్లో అయినా యివి అమలు జరుపవచ్చుట—

పోలీసులు యీ అధికారాలను యేవిధంగా వుపయోగించేదీ అప్పుడే బోధపడింది. అన్నామలై యూనివర్సిటీలో గతనవంబరు 16 న నెహ్రూ జయంతి సందర్భంలో విద్యార్థులు జరుపుకుంటున్న మీటింగును నిషేధించడమే గాక యూనివర్సిటీలో 144 సెక్షన్ జారీచేశారు. పోలీసులు విద్యార్థులపై అమలుజరుపుతూన్న యీ నిర్బంధవిధానం కేవలం యు పి: మద్రాసురాష్ట్రాలతోనే ఆగడంలేదు ఇటీవల కలకత్తావిద్యార్థులు ఒకవూరేగింపు జరుపుకుంటున్నారు. గతసంవత్సరం అజాద్ ఫౌజు నాయకుల విడుదలకొరకు జరిగిన ప్రదర్శనాల్లో రామేశ్వర్, అజ్మీర్ అను హిందూ, ముస్లిం విద్యార్థులు యిరువురు వీరమరణం పొందారు. వారిజ్ఞాపకార్థం యీ వుత్సవం చేయబడింది. అట్టిశాంతియుతమైన, నిరాయుధులైన విద్యార్థి ప్రదర్శనంపైకి సాయుధపోలీసులను పంపాడు ఘోష్. టియర్ గాస్ ప్రయోగించారు. పోలీసులను పంపడాన్ని సిగ్గులేకుండా కాంగ్రెసు మంత్రివర్గం సమర్థించుకోడమే గాక 'విద్యార్థులు ప్రభుత్వమును కూలద్రోయ చూస్తూన్నా' రని అంటాడు డాక్టరు ఘోష్

ఈ మూడు నాల్గు మాసాల్లో నేనిజపరిస్థితులు అర్థమవుతున్నాయి. భారత విద్యార్థులు తమ కర్తవ్యాన్ని అర్థం చేసుకుంటున్నారు. ముందు యింకెన్నో పోరాటాల్లో పాల్గొనవలసివుందనే విషయం స్పష్టంగా తేలిపోయింది. మన స్వాతంత్ర్యోద్యమం, ప్రజాతంత్ర సూత్రాలు అన్నీ చాల విషమావస్థలో వున్నాయని తేలినది. విద్యావిధానంను గూర్చి మనం కంటూ వచ్చిన కలలు. పునర్నిర్మాణ కార్యక్రమంను గూర్చినమనఆశలు- అన్నీ అడియాశలయ్యాయి.

కాబట్టి విద్యార్థివుద్యమ నిర్మాణం, పోరాట పటిమలను కొంత సడలవచ్చనే పొరపాటభిప్రాయాలకు స్వస్తిచెప్పండి. ఇంతకు ముందుకంటే యీనాడు మన అ భా వి. ఫెడరేషనును ఒక వాడియైన సంస్థగా చేయవలసిన అవుసరం యెంతేనివుంది. రేపు బొంబాయిలో జరుగనున్న విద్యార్థిమహాసభ బ్రహ్మాండమైన పోరాటాలమధ్య జరుగుతుందన్నది యదార్థం. అక్కడ మనవిజయాలను స్తుతించుకుంటాం. మతిలేకుండా విద్యార్థులపై విజృంభిస్తున్న మంత్రుల కుట్రల నరికట్టేందుకు ప్లానులు వేసుకుంటాం పవిత్రమైన భారత జాతీయోద్యమ ఆశయాలకు, ప్రజాశక్తుల విజయానికి, విద్యార్థులు యువకులు ఆశించుతూన్న నూతన సమాజంపైపుకు పూర్తివిజయం

(మిగతా 8 వ పేజీలో)

ఆసనాలు : కండలు

(3 వ పేజీ తరువాయి)

మును పుష్కలముగా సంపాదించుకొనును, ఈవిధముగా జీర్ణావయములు మంచి ఆరోగ్య స్థితియందుండుటకు శీర్షాసనము తోడ్పడును. ఇవిగాక ముఖ్యమైన వ్యాధులను శీర్షాసన మెలావివారించ గలదో చూతము

నరముల నిస్త్రాణ

ఈవ్యాధి నరములకు శుద్ధరక్తము పుష్కలముగా సప్లయి చేయబడకుండుటచే యేర్పడును. ఇందువలన బలహీనత; తలయందు బరువు అలసట; మందకొడి; నపుంసకత్వము, జ్ఞాపకశక్తి నశించడం; నిద్రలేమి; అగ్ని మాంద్యము, మలబద్ధకము మొదలగు వ్యాధులు సంభవించును శీర్షాసనము చేయుటవలన యీనాడులన్నియు నూతనశక్తిని పొంది పైవ్యాధులన్నియు నివారణ కాగలవు. ఇవిగాక, స్వప్నస్ఖలనము, ఉబ్బసము మొదలగు వ్యాధులుగూడ నివారణయగును. గిలక (Hernia) వ్యాధి గలవారు శీర్షాసనమువలన తమవ్యాధిని నివారించుకొనవచ్చును. కాని ఈవిషయములో స్వయముగా సాహసించి శీర్షాసనము చేయుటకంటె ఎవరైన నిపుణుని యొద్దనుండి వారి సలహాపై ఆచరించుట మంచిది.

(7 వ పేజీ తరువాయి)

లభించేవరకు మనం మనశక్తినంతా ధారవోసి పనిచేస్తాం

మన విద్యార్థి వుద్యమంలో చెల్లాచెదరై యున్న శక్తులను మరలకూడగట్టుకొచ్చేందుకు బొంబాయిలో అంతిమకృషిచేస్తాం మన వ్యతిరేకశక్తులను ఎదుర్కొనేందుకు సుసంఘటిత వుద్యమానికి పునాదులుగట్టిచేస్తాం.

మతకలహాలను నిర్మూలించేందుకు, సంస్థానాధిపతుల నిరంకుశ పెత్తనాన్ని నిర్మూలించేందుకు, విద్యార్థిహక్కులకొరకు జరిగిన పోరాటాల్లో మన ఫెడరేషను, విద్యార్థి కాంగ్రెసు కార్యదర్శితో భుజంభుజంకల్పి పనిచేసింది. భారత విద్యార్థిలోకంలోని సామ్రాజ్య వ్యతిరేక శక్తులన్నింటినీ కూడగట్టుకొని బలియమైన విద్యార్థి వుద్యమం ముందంజ వేసుతుంటూ పోతుంది.

(అఖిలభారతవిద్యార్థిమహాసభ ముందువ్రాసిన వ్యాసం).

హెచ్చరిక

మిక్కిలిగా హృదయబలహీనతగలవారును, అతితీవ్ర వ్యాధులచే బాధపడువారును ఈఆసనమును చేయరాదు మిగిలిన ఆసనములను క్రమముగా ఆచరించవచ్చును. కంటిజబ్బు, చెవిజబ్బు కలవారు ఆ జబ్బులను నయముచేసుకొన్న తర్వాతనే శీర్షాసనమును ప్రారంభించవలెను. పైత్యప్రకృతి గలవారు కొంతకాలము వఱకు శీర్షాసనమును వదలి మిగిలిన ఆసనములను ఆచరించుట మంచిది. కాని, వీరు నెమ్మదిగాను, చాలా కొద్దికాలముతోను శీర్షాసనమును ప్రారంభించి చేయుచుండవచ్చును. అయితేవీరు శీర్షాసనము చేయుటకు ఒక అరగంట ముందుగా ఒక అరకప్పుపాలు త్రాగుట అవసరము శీర్షాసనం చేయునప్పుడు భూమిపై తలయొక్క నడిమి భాగము మాత్రమే మోపవలెను శరీర భారమంతయు తలయే భరించవలెను మోచేతులు శరీరము నటునిటు కదలకుండా చేయుటకు మాత్రమే ఉపయోగపడవలెను శీర్షాసనమును 10 నిమిషముల పైకాలము చేసినయెడల వెంటనే అరకప్పుపాలు కాని, పండ్లరసముకాని తీసుకొనవలెను. ఏలననగా ఎక్కువ కాలము శీర్షాసనము చేయుట వలన జఠర గ్రంధులలో మిక్కిలిగా రసము ఊరి జఠరాగ్ని అతిశయించి యుండును కావున కొద్దిగా పాలను తీసుకొన్న ఈ జఠరాగ్ని శాంతించును. లేకున్న అతిశయించిన యీ జఠరాగ్ని శరీరమునకు హానిచేయునని ప్రమాణము కలదు. ఇచ్చట ఇంకొక ముఖ్యాంశము వివరించవలసి యుండును.

ఉడుకువ్యాధిచేత తరచు స్వప్నస్ఖలనములకు లోనగు చుండువారు ప్రాతఃకాలమున శిరస్నానముజేసి శీర్షాసనము జేసినవెంటనే, ఒక నారింజపండును తినిన యెడల కొద్దికాలములోనేవ్యాధినుండి విముక్తులుకాగలరు. అటులనే గంతవ్యాధిచే బాధపడువారు పైనజెప్పబడిన రీతిగా శీర్షాసనముచేసి ఒకనిమ్మకాయ రసమును పిండి దానితో కొద్దినీరుజేర్చి త్రాగుట మంచిది. పైవ్యాధులతో బాధపడునొకరిద్దరు మిత్రులకు నేనీసలహానిచ్చి వారిచే ఆచరింపజేసితిని అందువలన మంచి ఉపయోగము కన్పడెను. దంతవ్యాధిచేబాధపడువానికిదంతము లూడుటమాని బాగాగట్టిపడుట, వానికిపూర్వము వున్న గజ్జి, దురద పూర్తిగా పోవడం కన్పించెను.

గర్భవతులగు స్త్రీలు ప్రసవించువఱకునూ, ఆసనములు చేయరాదు. మలబద్ధకము ఎక్కువగా గలవారు పశ్చిమోత్తనాసనమును 3 నిముసములు మించి చేయరాదు. కాని యితరులుగూడా ఈ ఆసనమును ఐదునిముసముల కంటె ఎక్కువ కాలము చేయరాదు. అట్లు చేయదలచిన యెడల ఈ ఆసనముతోపాటు ఉడ్యాన బంధముకూడా చేయవలసి యుండును. ఏలనన పశ్చిమోత్తానాసనమును ఎక్కువ కాలము చేసినయెడల మలబద్ధకము పోవుటకు మారుగా వృద్ధియగును

భుజంగాసనం

ధనురాసనము, హలాసనము వెన్నెముకను వెనుకకు ముందునకు బాగావంగునట్లుచేయును. అందువల్ల వెన్నెముక తనయందలి కఠినత్వమును పోగొట్టుకొని మృదుత్వము చెందును. వెన్నెముక అన్నివైపులకు బాగా వంగుట యనగా నవయౌవనత్వ మనియే భావము. అదిగాక వెన్నెముకయందలి నాడుల కన్నిటికీ పైఆసనములవలన మిక్కిలి చురుకుదనము కల్గును. తద్వారా పురుషుల మర్మావయవములయందలి నరములకు గూడా రక్తము బాగా అందజేయబడి. అంగము బలహీనత చెందుట, లేపనశక్తి నశించుట మొదలగు మర్మావయవ వ్యాధులు నివారణ యగును

భుజంగాసనము, ధనురాసనము, హలాసనములను ఒక్కొక్కటి ప్రారంభదశలో 3 పర్యాయములు చేయుచుండవలెను. ప్రతి పర్యాయమునకు 3 సెకండ్లకాలము యివ్వవలెను. క్రమేపీ 15 రోజుల కొక పర్యాయం వంతున హెచ్చించుచూ, 6, 7 పర్యాయముల వరకునూ కాలమును 3 సెకండ్లనుండి ప్రతి పర్యాయమునకు 1 సెకండు చొ॥ నపెంచుచూ 6 సెకండ్లవరకునూ పెంచవచ్చును. ఏదేని కారణాంతరమువలన కొన్ని దినములు ఆసనములను మానివేసి మరల ఆచరించ దలచియున్న యెడల ప్రారంభములో ఒక్కొక్క ఆసనమునకు కొద్దికాలమునే వినియోగించవలెను. అయితే వీరు పూర్వము తాము ఆసనములను జేయుటకు వినియోగించిన కాలమును త్వరలోనే పొందవచ్చును. ఇక ఆసనముల వలన కండరముల కేమైనా ప్రయోజనము కల్గునేమో చూతము.

ఆసనములు : కండలు

రొమ్ముయొక్కయు, హృదయ కుహరము

(మిగతా 16 వ పేజీలో)

ఆంధ్ర యూత్ ఒలెంపిక్‌ను నిర్మించండి!

"ఈసురోమని మనుషులుంటే దేశమే గతి బాగుపడునోయ్" అన్నాడు అప్పరాయకవి. ఇలాగే తల్లి పసిపాపకు "ఉగ్గుతోనే ఏనుగంత సత్తువ, గుర్రమంత వడివచ్చి" అని దీవిస్తుంది. అంటే శారీరక సౌష్టవం, దేశానికెంత అవశ్యకతతో ఎంత ప్రాముఖ్యతతో పైమాటలు తెలియ పరుస్తున్నాయి.

అందుచేతనే వేలాది సంవత్సరాలనుండి శారీరక వ్యాయామం అనేక రూపాంతరాలు చెందుతూ వస్తూంది. ఈవ్యాయామం వ్యక్తిగతంగానే కాక వ్యక్తులమధ్య, జట్టులమధ్య పోటీల రూపంగానున్నప్పుడే సజీవంగా ఉంటుంది వీటిల్లో అతిపురాతనమైనవి, చెడుగుడు తరువాత 'చెర్రు' మొదలైనవి వచ్చాయి. పిమ్మట పాశ్చాత్య విద్యావిధానంతో పాటు దూకుట, ఫుట్‌బాల్, బాడ్‌మింటన్ మొదలైన ఆటలు వచ్చాయి.

అయితే పాశ్చాత్య విద్యా విధానంనుండి వచ్చిన ఆటలు విద్యార్థులలోను, పురాతనంగా ఉన్నట్టి ఆటలు సామాన్య యువకుల్లోను ఉన్నాయ్. ఇటీవల మన జాతీయ ఆటైన చెడుగుడులో 'పాయింట్సు విధానం' (method) రావడంతో సామాన్యయువజనులు కూడ గ్రామ గ్రామాలమధ్య పోటీలలో పాల్గొనడం జరిగింది దీనితో ఒకపెద్ద మార్పు వచ్చింది

తరువాత యువజన సంఘాలు విద్యార్థి యువజనులలో నున్న రెండు పద్ధతుల ఆటలను ఒలెంపిక్ పోటీలద్వారా జరుపుతున్నాయి. ప్రతి ఒక్కటీము అన్నిటీములతో ఆడే పద్ధతిని(League out method) ప్రవేశపెట్టబడింది. మొదటిసారిగా తెలుగులో ఆటల నిబంధనలను అచ్చువేయించి బహుళ ప్రచారం చేసింది. అందువలన సామాన్య యువజనులు కూడ గ్రామ, తాలూకా, జిల్లా, పట్టణ, ఒలెంపిక్కులలోఅన్నిరకాల ఆటలలోను అనుభవం గడించారు, గణించదగిన రికార్డుకూడ మూపెట్టారు.

అయితే ఒలెంపిక్కు, ఒక్క యువజన సంఘాలే పెట్టాయా? కాదు! ఇండియన్ ఒలెంపిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన స్వదేశ సంస్థానాలలోను, రాష్ట్రాలలోను ఒలెంపిక్స్ జరుగుతున్నాయి. ఇవి సామాన్య యువజనుల కందుబాటులోలేక జీవితమే వ్యాయామంగా పెట్టుకొన్నవారికి మాత్రమే ఉన్నాయి. ఇదే విధంగా ఇతర విదేశాలలోని అభ్యుదయకర ప్రభుత్వాలు వేలకొలది తాలింఖానాలు, పోటీ ప్రదేశాలు ఏర్పరచి వ్యాయామాన్ని ప్రజాబాహుళ్యంలోకి తీసికెళ్ళాయి అదేవిధంగా సామాన్య యువజనులకు అందుబాటులోనున్న ఆటలను ప్రవేశపెట్టి ప్రతియువతీ, యువకుడు పాల్గొను అవకాశం కల్పించాల్సియుంది అందులకను గుణ్యంగా ప్రప్రథమంగా భాషా ప్రయుక్త రాష్ట్రాల నాధారంగా రాష్ట్ర ఒలెంపిక్కుల నేర్పరచాలి. ప్రజాసంఘా లేర్పరచిన చోట్ల అనుబంధాలుగా అంగీకరించాలి.

ఇదే రకంగా ఆంధ్రదేశ ఒలెంపిక్స్‌లోని లోపం ఎంతైనా ఉంది. కొలది సంవత్సరాల నుండి గ్రామ, తాలూకా, పట్టణ, జిల్లా ఒలెంపిక్స్ ద్వారా వేలకొలది ఆటగాండ్రు పాల్గొంటున్నారు. రాష్ట్రవ్యాపితంగా వేలాది యువజనులు వ్యాయామ విన్యాసాలు జరిపినపుడు వివిధ ఆటలల్లోని నైపుణ్యం మరింత అభివృద్ధికాగలదు.

ఇదే ఆశయంతో కొలది సంవత్సరాల నుండి ఆటల ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న యువజనులు, విద్యార్థులు, ఆంధ్ర యువజన ఫెడరేషన్ ఆధ్వర్యాన, ఆంధ్ర ఒలెంపిక్ జరపటానికి పూనుకున్నారు. దీనికై చెర్రు, కొక్కో, పరుగు మొదలగు ఆటలతో, చిత్రకళాప్రదర్శన శాలలతో; వివిధ రకాల వ్యాయామ పరికరాలతో, చిత్రకళా ప్రదర్శనశాలలతో, ఆటగాండ్ర విడిది పెండాలలతోగూడిన ఒక విశాలవంతమైన స్టేడియం ప్లాను చెయ్యబడింది. గన్నవరం, విమానాశ్రయంవద్ద నిర్మించుటలోఈ స్టేడియం భవిష్యదాంధ్రయువజనులకు మార్గదర్శకంకాగలదు.

భారత దేశంలోని సోదర ఆటగాండ్రగు, వుత్తమ ఆటగాండ్రు, చిత్రకళావేత్తలు—

"అభ్యాసము కూసువిద్య అన్నారు. పట్టుదలే పటుత్వమన్నారు."

ఇంకెంతోదూరంలేదు, ఏప్రియల్ 2వవారం వెనక్కు తిరిగితే 2 నెలలు మాత్రమే ప్రాక్టీసు టైము. ప్రతి ఒక్క టీము (చెడుగుడు, బ్యాడ్‌మింటన్, కొకో) తమనైపుణ్యాన్ని పెంపొందించటానికి కృషిచెయ్యాలి. జనరల్ స్పోర్ట్సులో పాల్గొనేవారుకూడ తమతమరికార్డులను పెంపొందించు కునేందుకు సాధన చెయ్యాలి.


తమసోదరులు, బిడ్డలు, పైవిధంగా తమ ఆశీర్వచనాల ప్రకారం అభివృద్ధి అవుతున్నపుడు, సర్వవిధాల తోడ్పడటం ప్రజలందరి విధి. కాబట్టి రూపొందబోతున్న ప్రథమఆంధ్ర ఒలెంపిక్కుకు తగిన ధనసహాయం చెయ్యవలసినదిగా కోరుతున్నాం

పోటీలందు ఆటలు

1 చెడుగుడు
2 బాడ్‌మింటన్
3 కొకో
4 ఎత్తు దూకుట
5 బారు దూకుట
6 గడతో దూకుట
7 మైలు పరుగు
8 100 గజముల పరుగు
9 హర్డిల్సు
10 గుండు విసరుట
11 క్రికెట్ బంతి విసరుట
12 మోకు లాగుట
13 బస్తాల మోత
14 బార్ బెల్సు (బరువు లెత్తుట)
15 సైకిలు వేగము
16 సైకిలు నెమ్మది

ఖబడ్దార్! నైజాం! వీర

తెలంగాణా గెరి



తెలంగాణా బాలసైన్యం

తెలతెలవారుతున్న సమయం. చీకట్లు విడిపోతున్నాయి. 35 మంది నవయువకులతో కూడిన దళమొకటి "తెలుగుతల్లి బిడ్డలం - తెలంగాణ వీరులం" అంటూ కదం తొక్కుతూ పదం పాడుతూంటే ఎవరి హృదయాలు ప్పొంగవు? అంతవరకూ నైజాం నాజీల మిలటరీ దాడుల నెదుర్కొనే దెలాగా అని భయపడుతున్న దేశనేనిపాలెం (నైజాం మధిర తాలూకా) ప్రజలు తమ ముద్దుబిడ్డలైన యీ సాయుధదళం కదంతొక్కుతూ సాగిపోతుంటే ప్రక్కనున్న తొన్నలగడ్డ (యూనియన్ గ్రామం) ప్రజలతోపాటు మనకేం భయం. మనకూ మిలిటరీవుంది. ఇక చూద్దాం. వాడిపనేమతువుందో? అన్న ఆత్మవిశ్వాసం వెల్లడించారు. మధిరతాలూకా సాయుధదళం డిశంబరు 20 నుండి 22 వ తేదీ వరకూ 12 గ్రామాలలో సంచారం చేశారు. 4 వేల రూపాయిలు విరాళాలిచ్చి దీవించారు ప్రజలు, మరి నాలుగువేలు యిస్తామని వాగ్దానంచేశారు. ఈ సాయుధదళ సైనికులంతా పాతికేళ్ళ లోపువారే. నైజాం నరకాసురుణ్ణి పాతిపెట్టాలనే పట్టుదలతో యీ దళం చేసే విన్యాసాలు ప్రజల నెంతో ఉద్రేకపర్చాయి. ఎక్కడకు వెళ్ళినా స్వాగతాలే. ఈ ప్రజాసేనను జూస్తే ప్రజావ్యతిరేకులకు హడల్. మనసేన వెళ్ళగనే ప్రజలంతా తమనుపీడించే తప్పుడురికార్డులన్నీ చూపెట్టారు. కొన్నిచోట్ల పటేలు పట్వారీలు కూడ తెచ్చి ప్రభుత్వ రికార్డునంతా అప్పజెపితే వాటన్నిటినీ అగ్నిహోత్రునకాహుతిజేశారు. కంభంపాడులో యీ తప్పుడు రికార్డు ఒకపెద్దగుట్టయింది. దానిని తగలబెడుతోంటే పిన్నపెద్దల ఉత్సాహానికి మేర లేదు. గంటన్నరపైగా కాలింది.

తుర్లపాడు అనే గ్రామంలో ప్రభుత్వ

మోతాదు మనసైన్యాన్నిచూచి ఉద్రేకం పట్టలేక మనసైన్యంలో కలిసిపోతానన్నాడు. మనదళం వెంట 4 గ్రామాలుతిరిగాడు. తర్వాత వద్దువుగానిలే అని మనవాళ్ళు నచ్చచెప్పినంపేసరికి తలప్రాణం తోకకువచ్చింది. లోగడ ఉద్యమంతో సంబంధంలేని ఇల్లూరు గ్రామ ప్రజలు వెయ్యిన్నూటపదహార్లు యిచ్చారంటే మన ప్రజాసైన్య విన్యాసాలు ప్రజలలో ఎంత ఉత్సాహాన్ని ఉద్రేకాన్ని రేకెత్తించాయో బోధపడుతుంది. ప్రతిచోటా వెళ్ళి భోజనాల్లాపెట్టి పంపారు.

ఇంతేకాదు, మడిపల్లి అల్లీనగరంలలో వీరమాతలు దళానికంతటికీ వీరగంధాలుపూసి దండలువేసి ధీరులైపోరి విజయం సాధించండి! అంటూ దీవిస్తుంటే యువసైనికుల హృదయాలుప్పొంగి పోయాయి.

ఇంతకుపూర్వం ప్రజలంతా రాక్షసమిలటరీకి భయకంపితులై మనసేన వస్తుంటే 'మిలటరీ, అని పారిపోతుంటే వినాదాలిచ్చి జండా లెగుర

నైజాం మిలిటరీ

గెరిల్లాల విజ

రెండు సంవత్సరాలనుండి నైజాం ప్రభుత్వానికి ఎదురుగా నిలిచి వీరోచితంగా పోరాటాలు సాగించి నాయకులను తమ కంటిపాపల్లాగ కాపాడుకొని విజయాలు సాధించిన తెలంగాణా ప్రజలముందు రెండేమార్గాలున్నాయి. నైజాం పైశాచిక శక్తికి లొంగిపోయి, గూండాల, పోలీసుల దౌర్జన్యం కరువుకాటకాల పాలుగావడమా లేక స్వాతంత్రం, స్వేచ్ఛకొరకు నిలిచి అంతిమపోరాటం సాగించడమా? అట్లాంటి పరిస్థితిలో నైజాం తెలుగు ప్రజలు నిలిచి పోరాడడమే నిశ్చయించుకున్నారు. ఇండొనీషియా, వీట్నాం ప్రజల అడుగుజాడల్లో నడిచి ప్రజారాజ్యం సాధిస్తామని నిశ్చయించుకున్నారు. గ్రీసు గెరిల్లా వీరోచిత పోరాటాలు చూచి నూతనోత్సహంతో సంగ్రామశపధం చేశారు. ఎర్రుపాలేం స్టేషనుకు రెండుమైళ్ళలో వున్న మీనవోలు గ్రామంపై మిలిటరీ దాడి చేసింది, కనబడ్డ మనిషినల్లా హింసించారు. మిలిటరీవాండ్ర అఘాయిత్యాల్ని సహించలేక ప్రజలు ప్రతిఘటించారు. వీధివీధిలో పోరాటం జరిగింది. వీరోచిత పోరాటంలో ఒక ప్రజాసేవకుడు మరణించాడు. ఏలాంటి ఆయుధాలు లేకపోయినా రాళ్లు, రోకళ్ళు, బల్లాలతోనే ఎదిరించారు. కాల్పుల్నికూడా లెక్కజేయకుండా ప్రజలు ఒక్కసారిగా వెళ్ళి మిలిటరీపైబడి

కమాండర్ను చంపివేసి కసితీర్చుకొన్నారు. అతని దగ్గరున్న స్టెన్‌గన్, రివాల్వరు స్వాధీనపరచుకున్నారు. నల్లగొండ జిల్లాలో లెవీ వసూలుకు బయలుదేరిన తాసీల్దారు, అరబ్బులు, పోలీసులు, మిలిటరీ, ఇత్తెహాద్ గూండాలక్యాంపుపై ప్రజలుదాడిచేశారు. ప్రజల రాకచూచి పిరికిపందలు పరుగుదీశారు. ప్రజలు వెంటబడితరిమికొట్టారు. పారిపోయినపోలీసులు తాసీల్దారు 200 అరబ్బు గుండాలతో తిరిగి ఆ గ్రామంపైదాడి చేశారు. ప్రజలు సింహనాదాలు చేస్తూ ప్రతిఘటించారు. పోలీసులను గుట్టలదగ్గర వరకు రానిచ్చి రాళ్ళవర్షం కురిపించారు. 2 గంటలవరకు ఇరుపక్షాలవారు తీవ్రంగా పోరాడారు. చివరకు పోలీసు గుండాలు ప్రజల ధాటికి తట్టుకోలేక పారిపోయారు. ఈ తీరుగా ప్రజలు ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టు పార్టీల నాయకత్వననిర్మాణయుక్తమయినపోరాటాన్ని నడుపుతున్నారు. ప్రజాసైనిక దళాలు ఏర్పడుతున్నాయి. వేలకొలది యువకులు ఈ దళాలలోచేరి జైత్రయాత్ర జరుపుతున్నారు. గ్రామ గ్రామాన జాతీయ పతాక ప్రతిష్టాపన జరుగుతోంది, దేశద్రోహులను లొంగదీసి

తెలంగాణా హెచ్చరిక

అట్లూరి పూర్ణచంద్రరావు

ల్లాల విశేషాలు

వేస్తే అప్పుడు దగ్గరకు వచ్చేవారు. రాయపట్నంలో ఒకమంగలి క్షవరంచేస్తూ సగం చేసి మిలటరీవస్తోందని పారిపోతుంటే,వచ్చింది రాక్షస మిలటరీకాదు మన మిలటరీఅని తెలుసుకొని అపుడుకాస్త శాంతించాడు. ఈ గ్రామాలన్నిటిలోను మన సైనిక విన్యాసానంతరం ప్రజలలో నూతనోత్తేజం కల్గింది నాజీనైజాముకు త్వరలోనే గోరీకట్టగలమనే ఆత్మ విశ్వాసం ప్రతివారిలోను గోచరించింది. ప్రభుత్వానికి దినమొక గండంగాఉంది. గ్రామాలలో ప్రభుత్వ పాలనంతా చిన్నాభిన్నమై పోయింది. రికార్డంతా మంటపాలయింది. మన సైనిక విన్యాసానంతరం ప్రతిరాత్రి గజానికి ఒక మనిషిచొప్పున మధిరచుట్టూ నిలబెట్టి కాపలా కాస్తున్నారు. మధిర దగ్గర ఒకబ్రిడ్జి వుంది దానికి ఏడెనిమిది మంది రిజర్వుపోలీసులు కాపలావుంటారు దగ్గరలో మడిపల్లివుంది ఈగ్రామ చెరువుకట్టమీద ఉండి ఈలవేస్తే ఆభీరులు మళ్ళీ వెనక్కు తిరిగి చూడకుండా మధిర పరిగెత్తారంటే ఎంతగా హడలిపోతున్నారో బోధపడుతుంది.

ఈ విన్యాసానంతరం అనేకమంది యువకులు ముందుకువచ్చి తమనుకూడ యీ సైన్యములో జేర్చుకోమని ముందుకువస్తున్నారు అనేక గ్రామాలనుండి ఆహ్వానాలొస్తున్నాయి. తెలంగాణా జైత్రయాత్ర సాగిపోతోంది. ఆంధ్ర యువకులంతా ముందుకురావాలి. ఈ ప్రజాసేనకు అన్నివిధాలా సాయపడాలి తమ వద్దనున్న కాకి నిక్కర్లు చొక్కాలు వెంటనే పంపాలి

పరాజయాలు

సి. హెచ్. రాజేశ్వరరావు

య యాత్ర

గ్రామ పంచాయితీ కమిటీలునిర్మించుతున్నారు. ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీలు ఏర్పరచిన గెరిల్లా దళాలు, మిలటరీ పోలీసు, గుండాలపై దాడులుజరిపి ఆయుధాలు లాక్కుంటున్నాయి. దొరికిన ఆయుధాలతో నైజాంముష్కరులను ఎదుర్కొంటున్నారు. ఆయుధాలు లేవనే అనుమానమిప్పుడు తేలిపోయింది దినదినం ఈ దళాలు ప్రతి మూలకు వ్యాపించుతు, నూతనోత్సాహంతో ముందుకు సాగిపోతున్నాయి . ఏలాంటిమిలటరీ దురంతాలయినా ప్రజలపోరాట శక్తిని అణచ లేకపోతున్నాయి ప్రతీకారవాంఛ మిన్ను ముట్టుతోంది సుమారు 2000 గ్రామాలకుపైగా ఉద్యమం పాకిపోయింది. నల్లగొండ జిల్లాలో అన్ని తాలూకాలలో ఉద్యమం బలపడింది. వరంగల్, కరీంనగర్, అత్రాఫ్‌బల్దా,మహబూబునగర్ జిల్లాలలో దినదినం పెరిగి పోతోంది. తెలంగాణా ప్రజాసంస్థ, ఆంధ్రమహాసభ విస్తృతంగా అల్లుకొనిపోతోంది,

తెలంగాణా గెరిల్లాలంటే నైజాంనవాబుకు సింహ స్వప్నం, తెలుగు ప్రజలందరికీ ఆశాజ్యోతి. దినదినంమరాట్వాడ, కర్నాటకప్రజలు కూడ తెలంగాణాఅడుగుజాడల్లోనడుస్తున్నారు. సంస్థానంలోని ప్రజలంతా ఒక్కుమ్మడిగా లేస్తున్నారు. నైజాం నిరంకుశత్వం చితికిపోతోంది పోలీసులు. మిలటరీ, గుండాలు ప్రాణ భీతితో పెనుగులాడుతున్నారు, ప్రభుత్వ యంత్రం స్తభించిపోతోంది.

తెలంగాణా గెరిల్లాలంటేసామ్రాజ్యవాదులు, వారి తొత్తులగు పెట్టుబడిదారులు, భూస్వాములు తమకుట్రలు భగ్నమౌతుండగాచూచి తల్లడిల్లుతున్నారు,హైదరాదాదు ఇండియన్‌యూనియన్ లోని భాగమే అంటు అక్కడజరిగే భీభత్సాన్నుండి కండ్లు త్రిప్పుకుంటూంది ఇండియా ప్రభుత్వం. ఇండొనేషియా ప్రజాపోరాటానికి సహాయంచేస్తానన్న నెహ్రూఇండియన్ యూనియన్ బొడ్డులోవున్న నాజీ నైజాం విషయమై నోరుమెదపడంలేదు.

ఐనా తెలంగాణాగెరిల్లాలు ముందుకు సాగిపోతున్నారు. స్టేటుకాంగ్రెసు నాయకులేమన్నా నైజాంకు వ్యతిరేకంగా ప్రజానీకాన్ని కదలించుకుంటూ ముందుకు పోతున్నారు. ఇండియా ప్రభుత్వము నైజాంతో ఎన్ని మంతనాలాడినా విప్లవ జ్వాలలువెలిగిస్తూ పోతున్నారు పటేలుగారి ఆదేశానుసారం నైజాంను ప్రేమించడానికి వచ్చిన కె. ఎమ్. మున్షీగారిమధ్య, నిరంకుశ నిజాంప్రభుత్వం మధ్య తెలంగాణా గెరిల్లాలు నిలుచున్నారు నైజాం ప్రభుత్వం వందల కొలది తెలుగు తల్లులనుచెరిచి, వేలకొలది తెలుగు బిడ్డల్ని ఖూనీచేసి తెలంగాణాను కాల్చివేసి, ప్రజలముందు అన్నివిధాల పతనమయిపోయింది ఇటువంటి గూండా రాజ్యంతో యథాతథపు ఒడంబడిక కూడదు ఉప్పొంగిపోతున్న సంస్థాన ప్రజాశక్తికి తోడ్పడుతూ ఇండియన్ యూనియన్ ప్రభుత్వం సంస్థానములో జోక్యం కలిగించుకొని నిరంకుశత్వాన్ని కూలద్రోసి సంస్థాన ప్రజలకు స్వయంనిర్ణయ హక్కు నివ్వాలి అపుడే ఇండియన్ యూనియన్ ప్రజానీకం, సంస్థాన ప్రజానీకం తృప్తిపొందుతుంది తెలంగాణా గెరిల్లా శాంతిస్తాడు. విశాలాంధ్ర నినాదాలిస్తూ నూతనాంధ్ర నిర్మాణానికి పాటుపడుతాడు ,—

చందాదారులకు ప్రకటన

ఆర్యా,

మీకు సరిగాకాపీలు అందనిచో కార్యాలయంనకు కార్డువ్రాయునపుడు, మీ చందా నెంబరు, చందా సంవత్సరమో లేక 6 నెలలలో, లేక 3 నెలలో తెలియపర్చుతూ పూర్తిఅడ్రసు తెలియపర్చవలయును. ఇటుల పంపకున్నచో పెక్కు చందాలలో పేరు వెదకుట చాల కష్టముగా ఉన్నది. దయవుంచి వివరములతో పంపవలయును.

మేనేజరు

ఆగ్నేయ ఆసియా యువజనమహాసభకు తరలిరండు !


కలకత్తా - ఫిబ్రవరి 15 - 20

ప్రపంచంలో ఆసియాఖండం అతివిశాలమైనది ప్రాచీన కాలంలో స్వర్ణ చరిత్రను లిఖించుకున్న చైనా, భారతదేశాలు ఆసియాఖండానికి తలమానికాలు. కాని తరతరాల దాస్యత్వం ఆసియాదేశాల మూలుగులు పీల్చివేసింది. విదేశ సామ్రాజ్యవాదులూ, దేశీయ స్వార్థపరులూ ఈ దేశాలపై జోడుగుర్రాల స్వారీ చేశారు. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఈదేశాలన్నీ సామ్రాజ్యవాదుల వలసదేశాలయినాయి. బానిసత్వం ఆసియాదేశాలపాలిట దీర్ఘకాలవ్యాధిగా పరిణమించింది. నేడావ్యాధిసమూలంగా నాశనమయ్యేరోజు సమీపించింది. దేశదేశాలలోసామ్రాజ్యవ్యతిరేకక్రోధానలంజ్వాలలై లేచింది. అధికారం తమహస్తగతం చేసుకునేందుకు ప్రజలు ముందుకురికారు. ఈ ప్రజావిప్లవాగ్నిని చల్లార్చాలని సామ్రాజ్యవాదులు పడరానిపాట్లుపడుతున్నారు. ఇండోనేషియాపై డచ్చి సామ్రాజ్య వాదుల బాంబులవర్షం, వీట్‌నాంలో ఫ్రెంచి సామ్రాజ్యవాదుల హత్యాకాండ, బర్మా, భారతదేశాలలో బ్రిటిషు నిరంకుశ ప్రభువుల కొత్తఎత్తులూ ఇందులో భాగాలే. ముఖ్యంగా ఆగ్నేయాసియా దేశాలపై తమ రాక్షస పరిపాలన కొనసాగించాలని బ్రిటిష్, డచ్చి. ఫ్రెంచి సామ్రాజ్య దుష్టత్రయం, కలిసి కట్టుగాచేసే దుర్మార్గాలనేకం ! ఈ సామ్రాజ్య దురహంకారుల సైతాన్ రాజ్యంనుంచివిముక్తి పొందటానికి ఆగ్నేయ ఆసియాదేశాల ప్రజలందరూ కలిసి దెబ్బగొట్టాలి, ఇందు కోసమే స్వాతంత్ర్య రణరంగంలో అగ్రశ్రేణిలో విలబడే యువజను లందరూ ఏకాభిప్రాయానికి రావలి. అందుకే ప్రథమ ఆగ్నేయాసియా యువజన మహాసభ జరగబోతోంది.

ఎవరెవరు వస్తున్నారు ?

ఇండొనీషియా యువతీ యువకులు మహాసభను తమ దేశంలో జయప్రదంగా జరుపుకుందామని ఎంతో ఉత్సాహపడ్డారు. ఇంతలోనే డచ్చి విమానాలు బాంబులవర్షం ప్రారంభించాయి తమ శరీరంలో వేడిరక్తం ప్రవహించుతున్నంతవరకూ ఇండొనీషియా గడ్డపై డచ్చి కిరాతకుల పెత్తనం కొనసాగబోదని శపథం చేశారు. యుద్ధంలో రక్తధారలు కారుస్తున్న ఆ రణరంగధీరులు సరాసరి యుద్ధరంగంనుంచి మహాసభకు ప్రతినిధులుగా వస్తున్నారు.

ప్రజాస్వామికం పేరును మాటిమాటికీ ఉచ్చరించి కలుషితం చేసిన ఫ్రెంచిసామ్రాజ్యవాదుల సామ్రాజ్య రక్షణా ప్రయత్నాలను అడుగడుగునా అడ్డుపెట్టుతూన్న వీట్‌నాం యువక



సోరపోన్

ప్రపంచ యువజన నాయకుడు- ఇండొనేషియా యువకుల ప్రతినిధి

ప్రతినిధులు అప్పుడే మహాసభకు సన్నద్ధులౌతున్నారు.

బ్రిటిషు సామ్రాజ్యవాదుల కొత్త ఎత్తులను చిత్తుచేయటానికి పూనుకుంటున్న బర్మా, సిలోన్ యువజనవీరులు భారత యువక ప్రతినిధులతో ఎప్పుడు కలుద్దామా అని ఉవ్విళ్లూరుతున్నారు.

మలయా, సయాం, ఫిలిప్పైన్సునుంచీకూడా వివిధ వర్గాల యువకులూ మహాసభకు రాబోతున్నారు.

కొల్లి ప్రత్యగాత్మ

భారతదేశం నుంచి విద్యార్థి ఫెడరేషన్ విద్యార్థి కాంగ్రెస్, ముస్లిం విద్యార్థిసంస్థ, ఆంధ్ర యువజన ఫెడరేషన్, కలకత్తా శాంతి సేన, బొంబాయి లోకసేన మొదలైన విభిన్న పక్షాల యువకసంస్థల ప్రతినిధులు మహాసభకు ప్రతినిధులుగా రాబోతున్నారు.

అంతర్జాతీయ సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు ప్రపంచంలోఅన్ని దేశాల యువకసంస్థల నుంచీ సౌహార్ద్ర ప్రతినిధులు వస్తున్నారు.

అరుగో ! చైనా యువజన వీరకిశోరాలు ! అంతులేని అంతర్యుద్ధాన్ని ప్రేరేపించి చైనా దేశాన్ని అమెరికా పాదాక్రాంతం చేయబూనుకున్న చంగ్-కై షేకు పీచమణుస్తున్న ఆ యువకవీరులు తమ పునీత సందేశంద్వారా మనల్ని పులకితుల్ని చేయటానికి వస్తున్నారు.

అటు చూడండి ! గ్రీసు గెరిల్లాలు! ప్రపంచ సామ్రాజ్య శక్తులన్నీ ఏకమై తమపైకి దండెత్తి వచ్చినా చలించని హృదయంతో ప్రజ్వలించిన పరాక్రమంతో కత్తులుదూసి కదనరంగాన ఉరికారు తమస్వంతప్రభుత్వం స్థాపించి సామ్రాజ్యవాదులకు గుండెగాలమైన ఆ గెరిల్లాయోధులను కలకత్తా మహాసభలో చూసే అదృష్టం మనకు లభిస్తుంది.

ఆనాడు హిట్లర్ మూకలకు గోరీకట్టారు యుగోస్లావియా యువకులు, ఈనాడు దేశ పునర్నిర్మాణ కార్యక్రమంలో ఉరకలు తీసిన ఉత్సాహంతో ముందుకురుకుతున్నారు. ప్రపంచ ప్రఖ్యాత యువక రైల్వేనిర్మాతలు తమ అమూల్యసలహాలను ఆగ్నేయాసియా యువజన మహాసభకు అందజేస్తారు.

మొట్టమొదటిసారిగా ప్రపంచంలో సోషలిస్టు నగారా మ్రోగించిన సోవియట్ యువతీ యువకులు మహాసభలో తమ దివ్యసందేశం వినిపిస్తారు.

అంతేకాదు ! ఇంగ్లాండు అమెరికాలనుంచి కూడా సౌహార్ద్ర ప్రతినిధులు వస్తున్నారు. అట్లీ ట్రూమన్- మార్షల్ అండ్ కంపెనీ ఏజంట్లను

(మిగతా 16 వ పేజీలో)

గద్దెవిడరా! నైజాంరాజా!

వట్టికొండ రామకోటయ్య

— మాదిరి —

(ఓడ ఎక్కి నీ లండన్ పట్నం నేడే పోపోరా!)

గద్దెవిడరా! నైజాంరాజా!
ఒద్దోరిపోరా!
ఆగదోరి నీ పీఠం బిప్పుడె
లాగుకొందు మోరీ॥
సాగదురా నీ కసాయిపాలన
స్వాతంత్ర్యోజ్వల జగత్తులో
పోరాటంబున నీ ప్రభుత్వముకు
గోరీగట్టుటె నిక్కముగా!
నల్లగొండలో కొల్లగొట్టితివి
పల్లెలన్నిటిని ఒకనాడూ
మానుకోటలో మానభంగములు
మరచుటెట్లురా యీనాడు!
హసనాబాదు, అల్లీనగరం
బగ్గి కాహుతీ జేశావు
బచ్చోడు, మడుపల్లి గ్రామముల
చిచ్చుబెట్టి కూల్చేశావు!
దేశభక్తుల కుత్తుకలన్నీ
వూసకోత కోస్తున్నావు
ప్రతీకారమును తీర్చుకొనంగా
ప్రతినబూనితీ మీనాడు!
జైత్రయాత్రకై ప్రజాసైనికులు
సాయుధులయ్యీ సాగారు
విజయము తప్పక సాధిస్తామిదె
విజయపుఢంకా మ్రోగిందోయ్
నీవొద్దోరి పోరా!

◆ ◆ ◆

ఎత్తండి మనజాతి జెండా

— పొన్నా కోటేశ్వరరావు.

ఎత్తండి మనజాతి జెండా - దుష్ట-
నైజాము నెదిరించి నాశనంజేయంగ॥ఎ॥
కన్నతల్లినిబట్టి కాలుసేతులుగట్టి
పరులకమ్మిన పరమపాపి - తల్లి
చనుబాల దెగత్రాగి కన్నుగానక తల్లి
రొమ్ములనె దన్నాడు ఖలుడు-మాతృ
ద్రోహి యీతనిబట్టి తెగటార్చ వేవేగ॥
రైతు-కూలీ ప్రజల నెత్తురంతటి బీల్చి
క్రొవ్వుబలిసిన కటికివాడు - దేశ
సిరిసంపదలదోచి పరప్రభువులకుగూర్చి
మీకాలిబంటు నన్నాడు - దేశ
ద్రోహి యీతనిబట్టి తెగటార్చ వేవేగ॥
అజ్ఞాన కూపాన అణచివైచి ప్రజల
నరనరాలుగ నమలినాడు - పెద్ద
రాకాసియై ప్రజల ప్రాణాలతో నేడు
చెలగాట మాడుతున్నాడు - లోక
ద్రోహి యీతనిబట్టి తెగటార్చ వేవేగ॥
దేశమంటే మట్టిగాదోయి-మనుషులే!
మానవులమైపుట్టి మనమనుగడేదోయి?
మనశ్రీలు, సంపత్తు మన యింట
నిల్పుకొన
ఈమానవ ద్రోహి మసిజేయ వేవేగ॥ఎ॥

◆ ◆ ◆

తెలుగోడా!

— వి. వి. శేషాచార్యులు

ఆలస్య - మేలనో - తెలుగోడా
ఆదుకొని - సోదరుల - కాపాడా
నరులపాలిటి నేడు
నరకాసురుడు వాడు
నాజీలమరపించు
నైజాము ప్రభువురా
నరకపాలన నడుపుతున్నాడు
నరమాంస భక్షకుండైనాడు ॥ఆ॥
నీ అన్నదమ్ములను
నిలువునా నరికేసి
నీ అక్కచెల్లెండ్ర
నవమాన పరచుచు
నీఇంటికే చిచ్చుపెట్టాడు
నిలువుదోపిడి చేయుచున్నాడు ॥ఆ॥
నీజాతివారలను
నిర్మూలనముచేసి
నీ ఆంధ్రగౌరవం
నేలపాలుచేసి
నిన్నణచివేయగా చూచేటి
నీచులను నాశనముచేయాలి ॥ఆ॥
నైజామునాశముకు
నీజాతిరక్షణకు
నీ దేశముక్తికి
నీరాష్ట్రసిద్ధికి
ముక్కోటి ఆంధ్రులే కలవాలి
ముందునకు స్వేచ్ఛతోసాగాలి ॥ఆ॥

◆ ◆ ◆

విద్యార్థి

— వి. లక్ష్మి.

విశ్వమంగళ గీతి
వేయిగొంతుల నెత్తి
పాడరా! విద్యార్థి
విశ్వఖ్యాతిని గాంచరా॥
సంపూర్ణ స్వాతంత్ర్య
స్యందనము మనకింక
సమకూర లేదంచు
సాటివారికి తెల్పరా
విద్యార్థి
సఖ్యతా నెలకొల్పరా॥
సామ్రాజ్య రాక్షస
శక్తుల నెదిరించి
హిందు ముస్లిం ఐక్య
నినదంబు వినిపింపరా
విద్యార్థి
శాంతిదూతవు గమ్మురా॥
బానిసత్వపు విద్య
పనికిరాదిక ననుచు

(మిగతా 21 వ పేజీలో)

మచ్చుతునకలు ★ చిచ్చురవ్వలు

"ప్రజల 'జీవితస్థాయిని (Standard of living) పెంచాలని ప్రతిచోటా నినాదాలు బయల్దేరాయి జీవిత స్థాయిని పెంచాలనడం బాహ్య ఉపకరణాలకు మరింత దాసులమవడం అన్న మాట ఇంకా స్పష్టంగా చెప్పాలంటే 'పశు భావాన్ని' పెంపొందింప జేయడమన్నమాట.

ఈ మాటలు ఎవరు అంటారో చెప్పకోండి? "బిర్లా అని ఉంటాడు" అప్పేకాదు! "మిష్టర్ మార్షల్ మాటలై యుండవచ్చు" లేదు లేదు. "హిట్లర్ మాటలని తెలీటంలా"

అయినా మీలోమీకు పోట్లాట లెందుకు? ఈ మాటలు వారెవరవీకాదు. హిందూమత 'ఉద్ధరణ' కోసం కంకణం గట్టుకున్న పరమ పూజనీయ గురూజీ గోల్వాల్కరుగారి పసిడి తునకలివి! (మనరాష్ట్రవాదం 5 వ పేజీ) అంతటి మహనీయులు చెప్పతున్నారంటే మనం ఆచరించకపోవటం తప్పుగాదూ? కాబట్టి హిందూ మతానికి చెందిన ఓ యన్ జి, ఓ లారా! ఉపాధ్యాయులారా! కార్మికులారా! ఇకనుంచీ జీతంపెంచమని పొరపాటునైనా అడగబోకండి! అట్లా అడగటమంటే ఏమిటో తెలుసా! మీరంతా అమాంతం పశువులై పోతారన్న మాట! మరి తక్కువ జీతాలతో కడుపునిండే దెట్లాగంటారా? గురూజీయే దానికికూడా 'పరిష్కారమార్గం (!!)' చూపాడు. "నేడు భారతీయులు కుక్కలవలె, పొట్టనింపు కోవడమే పరమ ఆదర్శంగా భావించి, తమ తమ క్షుద్ర స్వార్థాలకొరకు, వ్యక్తిగతంగానో, సమిష్టి రూపంగానో రాజకీయ ప్రాబల్యాన్ని పొందడానికి నానా గడ్డి కరుస్తున్నారు" (పై పుస్తకంలోనే 6 వ పేజీ) కాబట్టి గురూజీబోధ ప్రకారం మీరంతా పొట్టనింపుకోవడమే పరమాదర్శంగా పెట్టుకోటం మానేయండి కడుపు కాలుతూంటే నేం. పాడుభౌతిక సుఖాలను విసర్జించండి! ఆకలిలో ఆనందం పొందండి! అందులోనుంచే సత్యం, శివం, సుందరం.. .

....

గురూజీ ఇక స్వతంత్రంఅంటే ఏమిటో చర్చించటం ప్రారంభించారు "స్వతంత్రమని నేడు ఉద్ఘాటింప బడుతూన్నది నిజంగా స్వకీయమేనా? లెనిన్‌ని ఆదర్శమూర్తిగా భావించి అతని విచారపద్ధతిని అనుసరిస్తూ నిర్మించు కొన్న తంత్రం లెనిన్ తంత్రం ఔతుందిగాని స్వతంత్రంగాదు" అయితే గురూజీ! ఈ 'క్షుద్రజీవి' కి ఒకఅనుమానం కలుగుతోంది 'స్వతంత్రం'పై మీ భావాలనుఆదర్శంగా భావించితే మళ్ళీ అదికూడా 'గురూజీతంత్రం' ఔతున్నదిగదా! ఎవరితంత్రం కాని స్వతంత్రం ఎక్కడ?

"విజానికి పశువులనునరికినట్లు పంజాబ్‌లో హిందువులను నరికారు. కాని పెద బొబ్బలు పెడుతూ మహమ్మదీయులను నరుకుతున్నారనే కల్పిత వాతావరణాన్ని నిర్మిస్తున్నారు" ('రాష్ట్రధర్మ' హిందూ మాసపత్రిక) పాపం! ఈ 'రాష్ట్రధర్మ' సంపాదకుడు అమాంతం గురువింద గింజతీర్పు చెప్పాడెందుకో! పంజాబ్‌పరిస్థితులను ఏమాత్రం నిష్పక్షపాతంగా విచారించిన వారైనా ఈ తీర్పుచెప్పలేరు. ప్రభుత్వ జర్నలిస్టు డి యఫ్. కారకా తన పంజాబు పర్యటనానంతరం ఈ విధంగా వ్రాశారు "పశ్చిమపంజాబ్‌లో" నాజీవాలంటీర్ల వలె ముస్లిం నేషనల్‌గార్డ్సు ఉన్నారు, తూర్పు పంజాబ్‌లో సిక్కుల సాహిదీదళ్, హిందూ మహాసభకు చెందిన ఆర్ యస్. యస్. లున్నాయి .ఉభయప్రభుత్వాలకూ వీరిని నిర్మూలించటం ఒకపెద్ద సమస్య అయ్యింది." రాష్ట్రధర్మ సంపాదకులు దీనికేమి చెబుతారో!

..

"హిట్లర్ తన సిద్ధాంతాల కయే గదా చచ్చింది? మిష్టర్ జిన్నా తనసిద్ధాంతాన్ని దృఢంగా స్థాపించాడు సాఫల్యాన్ని పొందాడు కాని మనభారతనాయకులు తమసిద్ధాంతాలను నాశనంజేసుకొని, హననంజేసుకొని ఆత్మార్పణ గావించారు".

అహో పత్రికా! సంపాదక మహాశయా! ఇప్పటికీ భారతదేశం మీబోంట్ల చలవవల్ల హిందూ-ముస్లిం రక్తపాతంతో ముంచెత్తబడింది, ఇకమిగిలింది హిట్లర్ పరిపాలనే! హతోస్మి! హతోస్మి! మీ 'పవిత్ర ఆశయా' లు మీతోనే అంతర్థాన మౌగాక!

కామ్రేడ్ పూర్ణం మనకిక లేడు

కామ్రేడ్ పూర్ణచంద్రరావు — మన కిక లేడు — పట్టుమని పాతిక సంవత్సరాలైనా నిండలేదు. జ్వరం దాపురించిది పదిహేను రోజులకు పైగా బాధపడ్డాడు — మనల్ని విడిచిపొయ్యాడు

అతనిది వెల్లటూరు బలీయమైన యువజనోద్యమమున్న గ్రామం అది ఆరు సంవత్సరాల క్రితం - అతనొక సాధారణయువకుడు, తన తొలిరోజులలోనే యువజనోద్యమం ఆకర్షించింది. వైజ్ఞానికరంగంలో ప్రవేశించాడు ఉత్సాహానికి తగ్గ ప్రోత్సాహం — అభిరుచికి తగ్గ అవకాశం లభించినాయి ఆ నాటినుండి యీనాటివరకు ఆ రంగంలోనే తీవ్రకృషి గావించాడు

తొలిగా ఆ గ్రామంలో వైజ్ఞానికదళాన్ని ఏర్పాటు చేసినవారిలో ఒకడు. ఆ తరువాత తాలూకాదళంలో పనిచేశాడు కొద్దిరోజులకే జిల్లాదళంలోకి ఆహ్వానింపబడ్డాడు — చివరి దశలో రాష్ట్ర దళంలో చేరకొన్నాడు, స్వయం కృషితో ఒక్కొక్క మెట్టు పైకిప్రాకి పెరిగాడు.

జిల్లాలో అనేక బుర్రకథ దళాలకు శిక్షణ యిచ్చాడు, కొత్త గ్రామాలలో దళాలను నిర్మించి తర్ఫీదు యిచ్చాడు ఫాసిస్టు వ్యతిరేక ప్రచారం రోజులలో తీవ్ర కృషి గావించాడు జిల్లా వైజ్ఞానికరంగ నిర్మాణానికి పునాదులు వేసిన వారిలో అతనొకడు ఆంధ్ర ప్రజానాట్యమండలిలో అతనొక ప్రధాన వ్యక్తి

బుర్రకథలలో చక్కటి సజీవమైన హాస్యాన్ని చెప్పేవాడు విచిత్రవేషాలలో తన ప్రత్యేకతను నిరూపించుకొనేవాడు ఉత్తమ నటుడుగా అభివృద్ధిచెందాడు

అతను యువజనోద్యమపు బిడ్డడు-అతనిని యువజనోద్యమం పెంచింది - పెద్దవాడ్ని చేసింది - కాని మనకు దక్కలేదు అతని మరణం యువలోకానికి, యువజనోద్యమానికి తీరని నష్టం.

కామ్రేడ్ పూర్ణం-మనకికలేడు, యువకపతాక నీడను నిలబడిజోహారులర్పిద్దాం. అతనుచూపిన బాటనేఅనుసరిస్తామని శపథంచేద్దాం అతన్ని. దేశంకోసం సమర్పించిన అతనికుటుంబానికి మనసానుభూతి అందచేద్దాం కామ్రేడ్ పూర్ణం ఇవే నీకు మా జోహార్లు.

— యం. వి. సుబ్బారావు.

ఒకనాడు క్రాపు పెట్టుకొంటే వెలి! నేడో?

యువజనసంఘాల కృషి

మెట్టప్రాంతాల్లో యువకులకు అరుగాలం పనివున్న మాట నిజమే. బండిచక్రంలాగా ఒక పని తర్వాత మరొకపని - సంవత్సరం పొడుగునా ఏదొకపని వుంటుంది. రెక్కాడితేగాని డొక్కాడని స్థితిలో సమాజంవుంది. సరైన నీటివనరులు, ఆనకట్టలు లేకపోవడంతో వున్న మాగానిని సాగుచేయడానికికూడ డెల్టా ప్రాంతాల్లోకంటె రెట్టింపు శ్రమ జేయాల్సి వస్తోంది. గొడ్డో గొప్పో ఆస్థి వున్న యువకులుకూడ తీరని పనిచేయాల్సిందే. శ్రమ ఏమాత్రం తగ్గినా అంతకు రెట్టింపువంట తప్పనిసరిగా తగ్గుతుంది - ఇదీక్లుప్తంగా మెట్ట ప్రాంతాలస్థితి. ఇలాంటి సామాజిక విధానం, ఆర్థికవిధానం, వ్యవసాయిక పద్ధతి మారినప్పుడే మనకు తీరికసమయం యేర్పడుతుంది. మనం సర్వతోముఖాభివృద్ధి నొందడానికి అవకాశం వస్తుంది. అందుచేతనే యీనాడు మన యువజన సంఘాల ప్రధాన కార్యక్రమాల్లో యంత్రాలపై వ్యవసాయాభివృద్ధి జరగాలనీ, నీటి వనరులు ఎక్కువ జేయాలని, భూస్వామిక విధానం మారాలనేది ఒకటి

కాని ఆ విధానాలు మారేవరకు మెట్టప్రాంతాల్లో యువజనోద్యమం లేదనుకోవడం పొరపాటే. అన్నిప్రాంతాల్లోను యువజనోద్యమం అభివృద్ధి నొందినపుడే మన ఆశయాన్ని సాధించగలం. యువజనసంఘ యితర కార్యక్రమాన్ని (వైజ్ఞానిక కార్యక్రమం లాంటివి) సాగించుటకు మెట్టప్రాంతాల్లో ఎలాంటిఅవకాశం వుందోచూద్దాం. మనంఎంత తీరికలేదనుకొన్నా మెట్టప్రాంతాల్లో అనేక నాటకదళాలు వుండడము చూస్తూనేవున్నాం. ఉదా: నందిగామ తాలూకాలోనే దాదాపు పాతికముప్పై గ్రామాలలో ఏదోఒకరకమైన నాటకం నేర్చుకొన్న దళాలున్నాయి. దీనినిబట్టి యువకులకెంత తీరిక లేకపోయినా ఏదోఒక ఉత్సాహకర కార్యక్రమంవైపుకెలా మొగ్గుతారో తెలుస్తుంది. యువకులంతా పాల్గొనకపోయినా చీట్లపేకకూడాకొన్ని గ్రామాల్లోవుంది. అందువల్ల ఆటల కార్యక్రమం పూర్తిగా సాగకపోయినా వైజ్ఞానిక కార్యక్రమంద్వారా అనేకమంది యువకులను సంఘంలోకి సమీకరించగలం. విద్య విషయం చూద్దాం. తీరికలేకపోవుటవల్ల చదువుకూడ చాల తక్కువ. చిన్నతనంనుండే చేలకు పంపడం గొడ్లవెంట పంపడం చేస్తారు. అందువల్ల రాత్రి పాఠశాలల కార్యక్రమంకూడ ప్రధానమైనదే. తద్వారా అన్నితరగతుల యువకులను కూడ వుద్యమంవైపుకు తీసుకొని రాగలము. మెట్ట ప్రాంతాల్లో యువజన సంఘం పైకార్యక్రమం తీసుకొనుటద్వారా అభివృద్ధినొందుటకు ఒక్క ఉదాహరణ యిచ్చి ముగిస్తాను.

నందిగామ తాలూకాలో చెర్వుకొమ్ముపాలెం గ్రామముంది, ఇది ముక్త్యాల జమీలో మారుమూల నున్నగ్రామం. చెరువుక్రిందనైనా మాగాని లేదు. నాగరికత తక్కువ. యువకులకు తీరిక చాలతక్కువ. అయినాగాని యువకులవిజ్ఞానాన్ని అభివృద్ధిచేయుటకు మార్గమేదా అని ఆలోచించాం. 'ముందడుగు' నాటకం ప్రారంభించాం. వచ్చీరానిచదువుతోనేపోర్షన్లుచదివారు. నాటకం ప్రదర్శించారు. యువకులందరి లోను సంచలనం బయల్దేరింది. నూతనోత్సాహం వచ్చింది. వారికున్న కొద్ది అవకాశంలో వాలంటీరుశిక్షణకూడాపొంది, ప్రజాసైన్యంగాతయారైనారు. ఆకలియాత్రల్లోపాల్గొన్నారు, ధాన్యంఎగుమతుల నరికట్టడంలో కృషిజేస్తున్నారు. రాత్రి పాఠశాలద్వారా మరికొందరు వుద్యమంవైపుకు వచ్చారు. గ్రామజీవితంలోనే మార్పువచ్చింది. క్రాపులు పెట్టుకుంటేనే వెలిబెట్టిన గ్రామంలో యీనాడు తమకున్న కొద్దిఆస్థిలోనే చందాలు వేసుకొని రేడియో తెప్పించు కొన్నారంటే ఎంతమార్పు వచ్చిందో ఆలోచించండి. మరల 'మాభూమి' నాటకం ప్రాక్టీసు చేస్తున్నారు. ఈనాడు తాలూకాలో బలమైన సంఘాల్లో యీ గ్రామయువజన సంఘమొకటి. మెట్టప్రాంతాల్లో యువజనోద్యమం ఎలా అభివృద్ధి అవుతూందో చూపడానికి యీ ఉదాహరణే చాలు.

ఈ కార్యక్రమంతో మెట్టప్రాంతాల్లో కూడ యువజనోద్యమాన్ని ముందుకు తీసుకొనిపోయి స్వతంత్ర భారత్‌లోని యువకులుగా మనకర్తవ్యాన్ని నెరవేరుద్దాం. రాత్రి పాఠశాలలకు ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ వహించేలా ఆందోళనచేసి విద్యావిజ్ఞానాభి వృద్ధికి కృషి చేద్దాం.

యువకులందరికీ మిలటరీశిక్షణ యివ్వాలని ప్రభుత్వంపై వత్తిడి చేద్దాం. ప్రజాసైనికులుగా మనగ్రామాలను, దేశాన్ని కాపాడుకొందాం.

—అట్లూరి పూర్ణచంద్రరావు.

జనవరి 9

నిర్బంధ వ్యతిరేక దినోత్సవం

బొంబాయి అఖిలభారత విద్యార్థిమహాసభపై బొంబాయి ప్రభుత్వ పైశాచిక నిర్బంధ విధానాన్ని గ్రామగ్రామాన ఖండించమని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ పిలుపు యిచ్చింది. ఆ పిలుపు సందుకొని ఆంధ్రలో జరిగిన ప్రజాసమీకరణ అంకెలలో:

ప్రదర్శనలు జరిగిన ప్రదేశాలు	35
సమ్మెలు జరిగిన విద్యాలయాలు	4
ప్రదర్శనలలో పాల్గొన్న విద్యార్థులు	20 వేలు
ప్రచారం జరిగిన ప్రజల సంఖ్య	1 లక్ష

'ఉడ్యానబంధము' వివరాలు

(8 వ పేజీ తరువాయి)

యొక్కయు కండరములకు సంబంధించినంత వరకు ఆసనములు మంచిబలము నొసగగలవు. కాని కాళ్లు, చేతులయొక్క కండరముల కేమాత్రమును బలమునొసగలేవు. అయితే ఈ కండరములయొక్క ఆరోగ్యమును మాత్రం కాపాడగలవు. కావున కండరనిర్మాణము గోరువారు ఆసనములతోపాటు సాయంత్రము నందు ఏదేని కసరత్తుచేయవలసియుండును. అందులకు ఈత చాలా ప్రయోజనకరమైనదని నా విశ్వాసము. ఆసనములను ఉదయమున మాత్రమే వేయవలయును. ఆసనములను వేయుటకుముందు ఏ వ్యాయామమునూ చేయరాదు.

పలువురు మిత్రులు ఆసనములను తాము ప్రారంభించి, చేయుచుంటిమనియూ, ఈ కొద్ది కాలంలో తమకేమీ ప్రయోజనం కన్పించలేదనియు వ్రాయుచున్నారు. కాని ఆసనములవలన పూర్తి ప్రయోజనములు పొందవలెననిన ఎంతయో ఓర్పు, నిదానము అవసరము. మందులవలెఒక్కసారిగా శరీరమునకు తాత్కాలిక ప్రయోజనమును ఆసనములు కల్గించలేవు. కొలదిగా ఓర్పు, మనోనిగ్రహము గలవారే ఆసనములను ప్రారంభించవలెను.

శరీరమునకు మిక్కిలి ప్రయోజనకరములైన ఉడ్యాన, నౌలిబంధములనుగూర్చివివరించమని పలువురు మిత్రులు సలహాలిచ్చియుండిరి. అందుచే ఈ వ్యాసములో ఉద్యానబంధమును గూర్చి మాత్రమే వివరించెదను. మరుసటి సంచికలో నౌలీబంధమును గురించియు ఉద్యాన, నౌలీబంధములయొక్క ప్రాముఖ్యతనుగూర్చియు వివరించెదను.

ఉడ్యానబంధమ

ఇది శరీరముయొక్క విభాజకమునకును, ప్రక్కటెముకలకును మంచి పరిశ్రమనిచ్చును. ఈ బంధమును ఆచరించుట బాగా చేతనైన తరువాతనే నౌలీబంధమును చేయవలసియుండును. ఈ బంధమును కూర్చొనియైనను, నుంచొనియైనను చేయవచ్చును. పటములలో రెండుపద్ధతులునుచూపబడియున్నవి. కూర్చొని చేయునప్పుడు చేతులను మోకాళ్ళపై ఆనించవలెను. ఆ విధముగా కూర్చొన్న తరువాత గర్భకుహరపు కండరములు గట్టిగా లోనికి అదిమి, ఊపిరితిత్తులలోని గాలిని పూర్తిగా పైకి విడువవలెను. చేతులను మోకాళ్ళపై బాగా ఒత్తిపట్టి, భుజములను, మెడను గట్టిగా అదిమియుంచవలెను. అప్పుడు గాలిని బాగా లోపలికి పీల్చుటకు ప్రయత్నించునట్లుగా ఉద్యమించి ప్రక్కటెముకలను పైకి లేపవలెను. కాని గాలిని మాత్రములోనికి పోనీయరాదు. ఆవెంటనే గర్భకుహరపు కండరములు వాటంతట అవే లోపలికి సంకుచించును. ఈ విధముగా లోని విభాజకముగూడ దానంతట అదే పైకి లేచును. పొట్ట లోపలికి పీక్కొనిపోయి యుండును. ఈ విధముగానే నిల్చొనియైనా చేయవచ్చును. ఇక ఎక్కువకాలము నిలువలేమని తోచిన వెంటనే మెడను, భుజములను సడలించి ప్రక్కటెముకలను దించి నెమ్మదిగా గాలిని లోనికి పీల్చుకొనవలెను.

ఉపయోగములు

ఈ బంధముయొక్క ఉపయోగములు వివరముగా మరుసటి సంచికలో వివరించబడును. ముఖ్యముగా మలబద్ధకం, అగ్నిమాంద్యము, కాలేయమునకు సంబంధించిన వ్యాధులను; స్వప్నస్ఖలనము, మొదలగు వానిని నివారించును. శరీరమునకు సంపూర్ణముగా నవయౌవనము కల్గజేయును.

(అనేకమంది పాఠకులు ఆసనములను గూర్చిన వివరములకు, సందేహములకు 'నవయుగ' కార్యాలయమునకు జాబులు వ్రాయుచున్నారు. అట్టిమిత్రులు శ్రీ కోన వెంకటేశ్వరావుగారు, I. L. T. D. కంపెనీ పర్చూరు, బాపట్లతాలూకా - గుంటూరుజిల్లా - గారితో నేరుగా సంబంధము నేర్పరచుకోగోర్తాము.)

సంపాదకవర్గం

యస్. వి. నరసయ్య (సంపాదకుడు)
యం. రామకృష్ణరావు
కె. ప్రత్యగాత్మ
యన్. వి. నారాయణ (మేనేజరు)

(12 వ పేజీ తరువాయి

కునేరు ! పొరపాటు ! ఇంగ్లాండు అంటే అట్లీ ఇంగ్లాండే కాదనీ, అమెరికా అంటే ట్రూమన్ అమెరికాయేకాదనీ, ప్రపంచ యువకులతో చేతులు గలిపే మరో ఇంగ్లాండమెరికాలున్నాయని తెలియ జెప్పేందుకు వస్తున్నారు.

ఆంధ్రయువకుల కర్తవ్యమేమిటి?

చరిత్రాత్మకంగా జరుగ బోతున్న ఆగ్నేయాసియా యువజన మహాసభలో ఆంధ్ర యువకులేంచేయాలి ? ఉన్నతమైన మన ప్రాచీనకళాస్వరూపాలను నవ్యరీతులలో యువజన సంఘాలు ఏలాముందుకు తీసుకు పోతున్నాయో కలకత్తాలో ప్రదర్శించి చూపాలి. దేశదేశాలయువక ప్రతినిధుల ముందు మన ఆంధ్రకళాఔన్నత్యాన్ని చాటిచూపాలి, అందుకే రాష్ట్ర యువజన ఫెడరేషన్ ఫిబ్రవరి 1 నుంచీ క్యాంపు పెట్టి సుశిక్షిత వైజ్ఞానిక దళాల్ని తయారు చేయబోతోంది.

మన ఆంధ్ర జాతీయఆట చెడుగుడు, గొప్ప ఆటగా ప్రపంచ యువజన ప్రతినిధులు చిన వోగిరాల యువజన మహాసభా సందర్భంలో కీర్తించారు. పాశ్చాత్య ఆటలకు మాత్రమే ప్రాధాన్య మీయబడుతున్న ఈతరుణంలో మన చెడుగుడు ఎంత చక్కటి ఆటయో ఋజువు చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఆంధ్రదేశంనుంచి రెండు చెడుగుడు టీములు తీసుకువెళ్ళాలని రాష్ట్ర యువజన ఫెడరేషన్ నిర్ణయించింది. తమ ఖర్చులు భరించుకునే ఉత్తమ ఆటగాండ్రు ఎవరైనా రావాలనుకుంటే వెంటనే రాష్ట్రయువజన ఫెడరేషన్ ఆఫీసుకు తెలియ జేయండి !

కలకత్తాకు తరలిరండి !

ఫిబ్రవరి 15 నుంచీ 20 వరకు ఆగ్నేయాసియా యువకుల కళ్ళన్నీ కలకత్తావైపే ఉంటాయి. ఆ అయిదు రోజులూ కలకత్తా నగరం ఆటలతో, పాటలతో వైజ్ఞానిక ప్రదర్శనాలతో, వివిధ దేశాల యువకుల కరస్పర్శలతో, తీవ్రచర్చలతో నిండిపోతుంది. ఆసియా యువకుల భవిష్యత్తుకు సంబంధించిన నిర్ణయాలెన్నో అమహాసభలో తేల్చబడతాయి. ఆంధ్రదేశంలో యువజనోద్యమ ప్రతిష్టకు తగినట్లుగా మహాసభకు ప్రేక్షకులు తరలిరావాలి, బెజవాడ నుంచీ కలకత్తా వరకూ మన నినాదాలు ప్రతిధ్వనించాలి. వెంటనే కలకత్తా ప్రయాణానికి సిద్ధంకండి ! మీరు రాదలచుకుంటే ఫిబ్రవరి 7 వ తేదీకల్లా రాష్ట్ర ఆఫీసుకు తెలియజేయండి. మహాసభకువిరివిగా విరాళాలువసూలుచేయండి !

డిటెన్షన్ వ్యతిరేక పోరాటంలో ఆంధ్రవిద్యార్థుల విజయాలు

1946 అక్టోబరు 18 న ఆంధ్రవిద్యార్థులు ముక్తకంఠంతో బానిసవిద్యావిధాన నిర్మూలనకు, తమదృఢనిశ్చయాన్ని ప్రకటించిన దినం. తాము ప్రదర్శించిన పోరాటదీక్ష ఫలితంగా విజయాలు సాధించారు. తిరిగి 1947 నవంబరు 26 న నిర్బంధడిటెన్షన్ వ్యతిరేక దినోత్సవాన్ని ఆంధ్రవిద్యార్థులు జరిపి, ప్రజాతంత్ర విద్యావిధానానికి ఎట్టిత్యాగాలైనా చేయటానికి తమసంసిద్ధతను ప్రదర్శించారు. ఆరోజున రాష్ట్రమంతటా సమ్మెలు, సభలు జరిగాయి. గత సంవత్సరం రాష్ట్రంలో నామమాత్రంగా వుండిపోయిన డిటెన్షన్ విధాన నిర్మూలనకు అంతిమపోరాటం సాగించాలని ఆసభలలో ద్యోతకమయింది. కాంగ్రెసు మంత్రివర్గాలు ఏర్పడి 2 సంవత్సరాలు కావచ్చింది. స్వతంత్రదేశం అయి నెలలు గడిచిపోతున్నాయి. కాని విద్యావిధానంలోని సామ్రాజ్యవాద ఛాయలలో ఇసుమంతైనా మార్పులేదు. విద్యార్థిలోకంపై పోలీసులాఠీ స్వైరవిహారం చేస్తోంది. విద్యార్థి పోరాటాలపట్ల మద్రాసు మంత్రివర్గం అవలంబించిన అభివృద్ధినిరోధక పంథాకు నిరసనగా వేలకువేలు ప్రజలు విద్యార్థులు ఆ సమావేశాలలో పాల్గొన్నారు.

ప్రభుత్వం దిగివచ్చింది
విద్యార్థి విజయాలు

25% సెలక్షన్ పరీక్షలలో డిటైన్ చేయవలెనని గత సంవత్సరం ప్రభుత్వం తాఖీదులు పంపింది. కానివిద్యార్థివెల్లువఆతాఖీదులను బుట్టదాఖలుచేసింది. సంవత్సరం అయినా విద్యాశాఖ మంత్రిగుణపాఠం నేర్చుకొనదల్చలేదు. 16% డిటైన్ చేయాలని తిరిగి యీ సంవత్సరంతాఖీదు పంపబడింది. నవంబరు 26న ఆంధ్రవిద్యార్థులు చూపిన విప్లవదీక్ష మంత్రివర్గానికి సింహస్వప్నంగా తయారైంది. వెంటనే10% తగ్గించమని తాఖీదు. పాపం ! విద్యాశాఖామంత్రిగారు, తమ తాఖీదులకు విలువలేకుండా చేయగలశక్తి విద్యార్థి లోకానికి వున్నదని గ్రహించలేకపోయారు. నవంబరు 26 న ప్రారంభించిన ఉద్యమాన్ని అంతిమ పోరాటంగా చేయుటకు సెలక్షన్‌లు బహిష్కరించండి అని కృష్ణాజిల్లా విద్యార్థి ఫెడరేషన్ కౌన్సిల్ పిలుపు ఇచ్చింది. ఇది తడవుగా కృష్ణాజిల్లా చల్లపల్లిలో ఐక్య కమిటీద్వారా 45 రోజులు విప్లవ దీక్షతో పోరాటం సాగించి విజయాన్ని స్థాపించారు. ఈ వినాదంతో కృష్ణాజిల్లాలోని హెడ్‌మాష్టర్లు తల్లడిల్లిపోయి, డిటెన్‌షన్లు వుండవని హామీయిచ్చి, డిటెన్షన్‌లు లేకుండా 10 ప్రదేశాలలో అమలు పర్చారు. ఇతర జిల్లాలలో సమ్మె నోటీసులు యిచ్చారు. తత్ఫలితంగా డిటెన్షన్‌లు లేవని ప్రకటించారు. రామచంద్రపురం వంటి ప్రదేశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు కలసి ట్యుటోరియల్ క్లాసులు నడుపుతున్నారు, ఆచరణలో రాష్ట్రంలోని పెక్కు హైస్కూళ్ళలో డిటెన్‌షన్‌లు లేవు.

డిటెన్షన్ వ్యతిరేకపోరాటం
(ఆఫీసుకు జేరిన వివరాలు)

సమ్మెలు జరిగిన ప్రదేశాలు	40
విద్యార్థులు కోల్పోయిన రోజులు	1 లక్షపైన
ప్రదర్శనలలో పాల్గొన్నవారు	37 వేలు
డిటెన్షన్లులేని ప్రదేశాలు	45

యూనివర్సిటీ అధికారులు తలఒగ్గారు

గుంటూరు విద్యార్థులు జరిపిన వీరోచిత పోరాట ఫలితంగాను, శ్రీ లింగారెడ్డి నిరశనవ్రతం సందర్భంలో విద్యార్థులు చూపిన నిశ్చయానికి ఆంధ్ర యూనివర్సిటీ ఎకాడామిక్ కౌన్సిల్ తలఒగ్గింది. కాలేజిలో డిటెన్షన్‌పద్ధతిని నిరుత్సాహపర్చాలని తీర్మానించారు. దీని ఫలితంగా కళాశాలలో డిటెన్షన్‌లు లేకుండాపోయాయని తెలుస్తోంది. ఇది ఆంధ్రవిద్యార్థుల 10 సంవత్సరాల త్యాగఫలితం.

ఇంత బ్రహ్మాండమైన విజయాలు సాధించటానికి ముఖ్యమైన కీలకం విద్యార్థుల ఐక్యశక్తి అని ప్రతి విద్యార్థి గుర్తించుతాడు. ఈ పోరాటాలలో విద్యార్థి ఫెడరేషన్, విద్యార్థి కాంగ్రెసు అని విభేదాలు మరచి ఐక్యకార్యాచరణ కమిటీలద్వారా పోరాటాలు సాగించారు. ఈ ఐక్యశక్తి నిరంకుశ అధికారులను లొంగదీసింది. కాని ముఠారాజకీయాలకు విద్యార్థి ఉద్యమ శత్రువులతో చేతులు కలపటానికి జంకని 'ఆంధ్ర విద్యార్థి' యూనివర్సిటీలో డిటెన్షన్‌రద్దునుగూర్చిఏమివ్రాసిందో చూడండి:

"విద్యార్థికాంగ్రెసు మెమొరాండంలో వడపోత విధానాన్ని రద్దుచేయుటకు పేర్కొన్న కారణాన్ని వైస్‌ఛాన్సలర్ చదివి సభ్యులకు వినిపించాడు. ఆ కారణాన్ని ఆధారంచేసుకొనియే వడపోతవిధానం రద్దుచేయబడింది."

ఇంతకన్న ఆత్మవంచన మరొకటి వున్నదా! శ్రీ సుంకర బోటి ఐక్యతా వ్యతిరేకుల పంథావలన విద్యార్థి ఉద్యమానికి ద్రోహం కలుగుతుందని ఆంధ్ర విద్యార్థులు, వారిసహచరులు గుర్తించుతున్నారు. అందుకే ఐక్యకమిటీలు ఏర్పడుతున్నాయి. గతరెండు సంవత్సరాల అనుభవాన్నిఅయినా యీ ఐక్యతా వ్యతిరేకులు గుర్తించుతారని ఆశించుదాం. లేనిచో విద్యార్థి ఐక్యశక్తి వీరిని దూరంచేస్తుంది.

ముందు కర్తవ్యం

మన పోరాటాలే మన విజయాలకు ముఖ్య కారణం అని అనుభవంలో గుర్తించాం. నేటి విద్యావిధానం రాష్ట్రంలోని పెట్టుబడిదారుల, జమీందార్ల కంట్రోలు క్రింద వున్నది. వారి పలుకుబడిని బలపర్చే అభివృద్ధి నిరోధక పంథా మద్రాసు మంత్రివర్గం అవలంబించుతో ది పౌరసత్వహక్కులు కూడా హరించబడినాయి. ప్రజాతంత్ర విద్యా విధానం మంత్రివర్గపు కనుచూపుమేరలోలేదు పెట్టుబడిదారీ, జమిందారీ పెత్తనాన్ని సుస్థిరంచేయుటకు ఉపయోగపడే మంత్రివర్గపు పాలసీలను ఐక్యతతో పోరాడి అరికట్టాలి. ప్రజాతంత్ర విద్యావిధాన సాధనకు ఎట్టిత్యాగాలైనా చేయుటకు ఆంధ్ర విద్యార్థులు సిద్ధమవ్వాలి.

—మల్లవరపు రామకృష్ణారావు

ఆంధ్ర జాతీయ వికాసానికి

ఏజన్సీప్రాంతాల సిరిసంపదల పరిశోధించాలి!

సత్తిరాజు రామచంద్రరావు

మూడుకోట్లజనం కల్గిన ఆంధ్రులలో కొందరు బర్మా, సిలోను, మొదలైన ప్రదేశాలలో రిక్షాలాగుటకు గాను వెళ్ళుచున్నారు దీనికి కారణం?! మూడుకోట్ల ప్రజలు బ్రతుకుటకుగాను జీవనాధారం లేదు. పంటలా? ఆంధ్రదేశ పంటలే ఆంధ్రులకు చాలవు పరిశ్రమలా? అసలే లేవు అందుచేతనే ప్రతిఏటా, రాయలసీమ విశాఖ ప్రాంతాలలో కరువువాతబడని మనిషే లేడు. సమృద్ధిగా పంటలు పండించుకోవాలంటే భూమిలేకనా, నీరులేకనా అంటే కాదు. ఆంధ్రదేశంలోని మహానదులలోని జలాన్ని 100 కి 6 వంతులే వ్యయపడుస్తున్నారంటే ఎంతతక్కువ సాగుబడి చేస్తున్నారో తెలుసుకోవచ్చు ఇంతతక్కువగా సాగుబడి చేస్తూయుండటంవల్లనే అమెరికా రచయిత "లూయీ ఫిషర్" "పూర్వం ఒకమాటు రెండుకోట్ల జనానికి సరిసరిపోని తిండిని 42 కోట్లకు పంచుకోమంటే జనం చచ్చిపోరా" అని అడిగాడు. కనుక 40 కోట్ల మందికి సరిపడే తిండిని కలుగచేయాలంటే భూమిని సాగుచేయాలి భూమి అదనంగా సాగుకు రావాలంటే మహానదులలోని నీటిని పంటకు వినియోగించాలి పంటకు వినియోగించాలి అంటే ఆనకట్టలు బ్రహ్మాండంగా కట్టాలి. కుంభకర్ణుని, నిద్రనుండి యుద్ధభూమికి లేపడం ఎంత కష్టమైందో, రామపాదసాగర ప్రాజెక్టు, సంగమేశ్వర ప్రాజెక్టు, తుంగభద్రా ప్రాజెక్టు. నిర్మించమనిభారత ప్రభుత్వాన్ని మేల్కొల్పడం అంతకష్టమైంది ప్రజల ఆందోళనాశంఖారావం ఎంతోకాలానికిగాని ప్రభుత్వానికి వినబడలేదు.

ఏనాడైతే ప్రాజెక్టులు నిర్మించారో, ఆనాడే సిరి సంపదలు భారతదేశానికిరావు. పండించే భూమికి ఎరువులు కావాలి ఎరువులుకావాలంటే మేక, పంది ఎరువులవంటి ఎరువులు విశాలమైన పంటప్రదేశానికి చాలవు భారతదేశంలోని ఇప్పటి పంటకుగాను, సగటున చదరపుమైలుకు ఒక పౌను ఎరువును కూడా వెయ్యడంలేదు అదే ఇతరస్వతంత్రదేశాలలో చ మైలుకు 100 పౌనులకుపైన ఎరువును వేస్తూయున్నారంటే మనపంట భూమిని కూడ సరిగా సాగుచేస్తే ఎంత సారవంతమైన పంట నిస్తుందో ఆలోచించ వచ్చును భారతదేశంలో ఉత్పత్తి అయ్యేఎరువు చాలతక్కువ అందులో యంత్రాలతో తయారుచేసే ఎరువులు లేనే లేవనిచెప్పాలి ఏజన్సీలలోని ఎత్తైనజలపాతములవల్ల, యంత్రసహాయంతో భూమినిసాగు చెయ్యవచ్చునని పూర్వ ప్రభుత్వపు ఎడ్వైజర్ శ్రీ శౌంరి రామమూర్తి పంతులుగారు చెప్పారు గోదావరి జిల్లాలోని రంపకొండల నుండి ప్రవహించే జలపాతం, తిరుపతి దేవస్థానపుకొండలనుండి వచ్చేజలపాతం మొదలైన వాటివల్ల ఎరువును వుత్పత్తి చేయవచ్చును.

నత్రజనిని ఉత్పత్తి చేయడమే గాకుండా ఏజన్సీలలోయుండే ఖనిజసంపదలను అభివృద్ధి పరచి, పైకితీయుటకుగాను యువతీ, యువకులు నిరంతరాందోళన చేయవలసి వుంది. భద్రాచలంకు నాలుగుమైళ్ళదూరంలో 'ఉష్టకుంగాల' అనే గ్రామంవుంది అక్కడ గోతులు త్రవ్వితే నీరు వేడిగావుంటుంది దీనిని చదువురాని ప్రజలు శీతారాముల మహత్యం! వారికి వేడినీళ్లు కావాలనేటప్పటికి వేడినీళ్ళు వచ్చాయి! అనిఅంటుంటారు. దానినే చదువుకొన్న యువకుని అడిగితే అక్కడ భూమిలో గంధకంఉంది! అంటాడు. ఇదేవిధంగా ఏజన్సీలలో ఎన్నిరకముల గనులున్నాయో చెప్పలేము భద్రాచలం తాలూకా, గౌరీదీనిపేట, తోటపల్లి బెడదనూరు, చింతలపూడి మొదలైన ప్రదేశాలలో నేలబొగ్గుఉందని నిపుణిది తూర్పుగోదావరిజిల్లాలో గ్రాఫైటు, వజ్రములు, గోదావరి నదీప్రవాహం వెంబడి బంగారు రేణువులు, కోవలిన్ మినరల్ వాటర్, కట్టడపు రాళ్ళు, రంగులకు ఉపయోగించే "నిసర్ఫినా కొరైరా" కాయలు, కర్రలకు ఉపయోగించే ఎర్రచందనం, గాజు పరిశ్రమకు ఉపయోగించే మేలురకపు ఇసుక, సోడాయాష్, సున్నపురాళ్ళు వగైరాలు ఒక్క జిల్లాలోని ఏజెన్సీ తాలూకాలలోనే దొరికినపుడు, ఆంధ్రదేశపు ఏజన్సీలలో ఎన్నెన్ని ఖనిజసంపద లున్నవో మనం వూహించుకోవచ్చు

ఏజన్సీ ప్రాంతాలలోని ఈ సిరిసంపదలను పరిశోధించి వినియోగించిన, ఆంధ్ర ప్రజల సౌభాగ్యం ఎంతేని అభివృద్ధి చెందగలదు. ప్రధమ శ్రేణి పరిశ్రమలను నిర్మించుకోగలం, జానెడు పొట్టకొరకు, తమ మాతృభూమిని విడిచి పరాయి దేశాలకు, ఇతరరాష్ట్రలకు వలసపోయేగతి ఆంధ్రజాతికుండదు.

ఈ కర్తవ్య నిర్వహణకు నేటి ప్రభుత్వం పూనుకొనుటలేదు ఆంధ్రవిజ్ఞానాన్ని,సిరిసంపదలను అభివృద్ధి పరచుటలేదు. దీనిఫలితంగా జమీందారులక్రింద, పెట్టుబడిదారీ దోపిడీక్రింద ఆంధ్రజాతి అణగారిపోతుంది. ఆంధ్రయువకులు ఈ స్థితిని తొలగించుటకు కంకణము గట్టుకోవాలి ప్రజలను సమీకరించాలి, ప్రభుత్వమును, ప్రజావాణితో నిద్రనుండి మేల్కొల్పాలి. అప్పుడే ఈ ఏజెన్సీ ప్రాంతపు సిరిసంపలను ఆంధ్ర జాత్యభ్యున్నతికి వినియోగించగలం ఆంధ్ర యువకుల వికాసానికి తోడ్పడే పరిస్థితులను మన దేశంలో నిర్మించగలం యువకులకు తగిన పరిస్థితులను మన సమాజంలో నిర్మిచగలం. ఈ కర్తవ్య సాధనకు పూనుకొనుటకు ప్రతిఆంధ్ర యువకుని విద్యుక్త ధర్మం.

ఏజెంట్లకు హెచ్చరిక

మార్చిలో నవయుగ జన్మదిన సంచిక వేస్తున్నాం అదే పక్షపత్రిక మొదటిసంచిక 32 పేజీలతో, శ్రీయుత అబ్బాస్, మల్లంపల్లి సోమశేఖరశర్మగారి ప్రత్యేక వ్యాసాలతో మార్చి 15 కి వస్తుంది వెల 0-6-0. ఏజెంట్లందరు మార్చి 1 వ తేదీకి తమ తమ ఆర్డర్లు అడ్వాన్సులు పంపాలని ప్రార్థన

— మేనేజరు

టేబిల్ టెన్నిస్ ఛాంపియన్ —

'వేనా' తో గంట!

(మా విలేఖరి)

పట్టణాలలో మధ్యతరగతివారు ఆడే ఆటలలో టేబిల్ టెన్నిస్ చాలా ప్రాధాన్యము వహిస్తుంది. అందుకే ప్రతి క్లబ్బులోనూ టేబిల్ టెన్నిస్ తప్పకుండా ఉంటుంది. 20 సంవత్సరాలక్రితం లండన్‌లో ప్రపంచ టేబుల్ టెన్నిస్ పందాలు జరిగినప్పటికీ ఇప్పటికీ ఈ ఆట ఎంతో అభివృద్ధిచెందింది. గత సంవత్సరం జరిగిన పోటీలలో జకోస్లోవేకియా యువకుడు 'బొహిమిల్ వేనా' 1వ ప్రపంచ ఛాంపియన్‌గా గెలుపొందాడు. ఒక్క 'వేనా'యే గాకుండా స్లార్, ఆండ్రియడ్స్ లాంటి ప్రపంచ ప్రఖ్యాత టేబుల్ టెన్నిస్ ఆటగాండ్రుకూడా జకోస్లోవేకియాకు చెందినవారే। ఈ ముగ్గురినీ 'ముగ్గురు యోధులు' అని వాడుకగా పిలుస్తారు.

వేనా జన్మస్థలం జక్ దేశపు రాజధాని ప్రేగ్ నగరం. వయస్సు 28 సంవత్సరాలు. బక్కపల్చని శరీరం. గత సంవత్సరం ఒకసారి వేనా, స్లార్- ఇద్దరూ కలిసి స్వీడన్ దేశంలో ప్రదర్శనఆట ఆడుతున్నారు. "మీఇద్దరూ ఎప్పుడయినా జర్మన్ కాన్‌సెన్ట్రేషన్ క్యాంపులో ఉన్నారా?" అన్నారెవరో చలోక్తిగా। "అబ్బే! ఆ అదృష్టం మాకు పట్టలేదు. మా ఆండ్రియడ్స్ జర్మన్ గెస్టాపోవాళ్ళ చలవవల్ల ఆ మహద్భాగ్యం పొందాడు" అన్నాడు వేనా నవ్వుతూ. నిజంగా, మనిషిని చూస్తే ఈ బక్కవాడు ప్రపంచ ఛాంపియన్ ఎలా అయ్యాడా అనిపిస్తుంది.

ఇండియన్ టేబిల్ టెన్నిస్ ఫెడరేషన్ వారి ఆహ్వానంపై గత డిసెంబరు నెలలో వేనా, ఆండ్రియడ్స్‌తో కలిసి భారతదేశానికి వచ్చాడు. ఆ సందర్భంలో గుంటూరులో కూడా రెండురోజులు 'ప్రదర్శన పందెం' లో పాల్గొటానికి వచ్చారు

ఈ సందర్భంలో 'నవయుగ' విలేఖరిగా 'వేనా' తో ఇంటర్వ్యూకి వెళ్ళాను. "మీరు పత్రికా ప్రతినిధులా?" అంటూ చిరునవ్వుతో లోపలికి ఆహ్వానించాడు. నా కుతూహలం కొద్దీ చాలాప్రశ్నలు వేశాను. అయితే నాకొక అవరోధం కలిగింది. వేనా ఇంగ్లీషులో ధారాళంగా మాట్లాడలేడు పైగా జక్‌భాషకు సమీపంగా ఉండేది ఉచ్ఛారణ। అయినప్పటికీ ఆయన ఓర్పుతో నాప్రశ్న లన్నింటికీ చాలా వివరంగా జవాబిచ్చాడు. మా సంభాషణలలో కొన్ని ముఖ్యభాగాలను ఈక్రింది ఇస్తున్నాను:

ప్రశ్న : మీదేశానికి జాతీయఆట ఏది ?

జవాబు ; ఫుట్‌బాల్ ।



'వేనా' - టేబిల్ టెన్నిస్ ఛాంపియన్

ప్ర : ప్రపంచ ఆటల పోటీలనుగురించి మీరేమి చెబుతారు ?

జ : అంతర్జాతీయ ఎథ్లెటిక్ ఫెడరేషన్ ఆధ్వర్యాన ఈపోటీలు జరుగుతాయి. ఈసంవత్సరం రష్యాకూడా ఈఫెడరేషన్‌లో సభ్యత్వం తీసుకుంది. రష్యన్లతో ఆడటమంటే ఆటగాళ్ళంతా చాలాఉత్సాహ పడతారు. మామూలుగా జరిగే పోటీలలో రెండురకాలుంటాయి. (1) బరువైన ఆటలు (Heavy atheltic) (2) తేలిక ఆటలు (Light atheltic). రెండవరకం ఆటలలో టేబిల్ టెన్నిస్ ఆట చాలాహుషారుగా ఉంటుంది. ఇంగ్లాండులో ఒకసారి మేము ఈఆట ఆడుతూండగా 9000 మంది ప్రేక్షకులు హాజరయ్యారంటే టేబిల్ టెన్నిస్ ఎంతసరదాగా ఉంటుందో వేరే చెప్పనక్కర్లే దనుకుంటాను।

ప్ర : భారత దేశంలో టేబిల్ టెన్నిస్‌లో రాణించగల ఆటగాళ్లెవరు ?

జ : శివరామన్; చంద్రాణా. ఇద్దరూకలిస్తే భారతదేశానికి అంతర్జాతీయ పోటీలలో మంచి ఛాన్సు వస్తుంది. కాని ఏమిలాభం ? అని వేనా నిస్పృహ వెలిబుచ్చాడు.

ప్ర : అదేమిటి అట్లా అంటున్నారు ? అన్నాను ఆదుర్దాగా.

జ : శివరామన్ విషయంనాకు తెలీదుగాని చంద్రాణా ఏదో ఉద్యోగంచేసుకుంటున్నాడు. ఉద్యోగంవదిలి పెట్టి రావాలంటే డబ్బుండాలి గదా।

ప్ర : మీదేశంలో ఇటువంటి వారికి ప్రభుత్వం ఏమైనా సహాయం చేస్తుందా ?

జ: సామాన్యంగా ఇటువంటివారివిడబ్బున్న క్లబ్బులైతే అవేభరిస్తాయి లేకపోతే ప్రభుత్వం తోడ్పడుతుంది. ఇంకా ఇలా అన్నాడు: టేబిల్ టెన్నిస్‌లో ఇటీవల అభివృద్ధి అయిన కళ ఏమిటంటే వేగంగా ఆడటం. చంద్రాణా ఈ విషయంలో అభివృద్ధికావాలి. శివరామన్‌కింకా అనుభవం, దండచెయ్యి స్థిరత్వం అవసరం. ఈ ఇద్దరూ కలిసి పైలోపాలు పోగొట్టుకుంటే ప్రపంచరంగంలో గణుతికెక్కుతారు.

ప్ర : మీరు ప్రపంచ యువజన ఫెడరేషన్ ప్రేగ్‌లో జరిపిన వేడుకలలో పాల్గొన్నారా ?

జ : ఆఁ। ప్రపంచ యువజన ఫెడరేషన్ నన్ను ఆహ్వానించింది. అక్కడ నా ఆట ప్రదర్శించాను. అంతర్జాతీయ ఆటల పోటీల వల్ల ఒక దేశానికీ మరొక దేశానికీ సంబంధం ఏర్పడుతుంది. అందరం భుజం భుజం కలిపి ఒకే ఆశయంకోసం పోరాడాలనే సమిష్టితత్వం పెంపొందుతుంది.

బాలవీరుడు



బుల్లిబుల్లి తమ్ముళ్ళూ
చిట్టిచిట్టి చెల్లెళ్ళూ
కమ్మని కథనే చెబుతాను
అల్లరిమానీ వింటారా ?—

రష్యా దేశములోపాలా
"వాక్ టిక్" అనె వూరున్నాది
ఆవూళ్ళోనె వున్నాడు
బాలుడు "రోచిక్ వాషినిస్కా"

చక్కని రష్యా దేశమును
కాజేద్దామనె కోరికతో
క్రూరులు, దొంగలు జర్మన్లు
రష్యాపైన పడ్డారు —

పంటలు, మంటలో కలిపారు
పశువుల తెగ నరికేశారు
రైళ్ళను నాశంజేశారు
యిళ్ళకు నిప్పంటించారు —

"రోచిక్" అన్నా, నాన్నాలు
జర్మన్లను ఎదిరించుటకు
రష్యాను రక్షించుటకు
సైనిక దళములో చేరారు —

"రోచిక్" అమ్మ "వారెట్‌గా"
రాష్ట్ర గెరిల్లా దళమునకు
శత్రుల రహస్య స్థలములను
తెలిపే పనిలో కుదిరింది —

బాలుడు రోచిక్ వాషినిస్కా
గ్రామంలోని బాలురతో
చేతి బాంబులూ చేసేటి
"ఫాక్టరి"లో పనిచేస్తుండె —

జిల్లా సైనిక దళపెద్ద
"స్టాలిన్‌గ్రాడ్" రంగంబునకు
చేతిబాంబులూ పంపమని
టెలిఫోనులో చెప్పాడు —

పెద్దలూ లారీ తీశారు
బాంబుల నందులో పేర్చారు
చెట్ల కొమ్మలను దూర్చారు
అంతా సిద్ధం చేశారు —

డ్రైవరుకోసం వెదికారు
ఎవరూ, డ్రైవర్ అన్నారు
యిద్దరు బాలురు వచ్చారు
అందులో "రోచిక్" వున్నాడు.

లారీ బిరబిర కదిలిందీ
వాగులు వంతలు దాటిందీ
రుప్పలు తిప్పలు ఎక్కిందీ
అడవుల్లోనే పోతోంది—

బరబర పోయే లారీని
పొదలమాటున దాక్కున్న
జర్మనువాడే చూచాడు
టాంకుతో వెంటా పడ్డాడు—

మిషన్ గన్నెక్కు బెట్టుకుని
"ధణధణ"వచ్చే టాంకూనూ
బాలుడు "రోచిక్" చూశాడు
ఉపాయ మొక్కటి చేశాడు—

లారీలోని బాంబులను
"రోచిక్" నడుముకు కట్టుకొని
లారీనుంచి దూకాడు
టాంకుకు అడ్డంపడ్డాడు—

"ధామ్మ"ని బాంబులు ప్రేలాయి
"రోచిక్" ముక్కలు అయ్యాడు
టాంకు దుమ్ములో గలిసిందీ
లారీ "బిరబిర" పోయిందీ—

"స్టాలిన్‌గ్రాడ్" రంగంబునకు
చేతిబాంబులే అందాయి
జర్మన్లసేనక్కు మళ్ళారు
రెడార్మి విజయం పొందింది—

—రావూరి గోవిందాచారి

విద్యార్థి

(13 వ పేజీ తరువాయి)

పారద్రోలీ నీవు
తల్లి భాసను తలచరా
విద్యార్థి
ఉల్లమున నుప్పొంగరా॥


విద్యార్థి యువకుల
వీరర క్తము బిల్చు
వడపోత జలగల
వణికించి వారించి
దేశహితవును గూర్పరా !
విద్యార్థి
దీనదుర్దశ మాన్పరా॥

అజ్ఞాన తమమిల
ఆవరించిందోయ్
విజ్ఞాన మెదజల్ల
అధ్యాపకుడవై
అరుదెంచరా
విద్యార్థి
ఆదర్శజీవితం భాసింపరా॥

(విద్యార్థిగేయ సంపుటినుంచి)

....

బొంబాయి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా
విద్యార్థుల వీరోచిత పోరాటం




"కాంగారు" మైదానాన్ని
పోలీసు లాక్రమించిన దృశ్యం



'కాంగారు' మైదానంలోనికి
విద్యార్థుల ప్రవేశం

విజ్ఞాన - విజయాలు



పంచదార తయారు చేయు విధము

తీపికోసం బెల్లం వాడుతూన్న సంగతి అందరికీ తెలిసినదే। భోజనపదార్థాలలో మన ముపయోగించే బెల్లం ఎక్కువగా చెరుకురసంనుండే తయారు చేస్తున్నారు చెరుకుగడలనుండి రసము తీసి అందులో విప్పత్తి ప్రకారం సున్నం కలిపి పెద్ద పెద్ద యినుపతొట్టెలలో మరుగబెట్టి, బెల్లంగా తయారుచేస్తున్నారు ఈ మాదిరిగా తయారుచేసిన బెల్లం కావలసిన తీపినిస్తుందే గాని యిది పూర్తిగా దుర్గుణాలకు దూరంగా ఉందని చెప్పలేం. కారణం ఏమంటే, చూడండి: బెల్లాన్ని కాసేపు బయట నుంచామంటే దీనకు వేలు ఈగలు చుట్టూ ముసురుతాయి. ఈగల వల్లనే అనేక అంటువ్యాధులు ప్రబలుతున్నాయనేది నగ్నసత్యం. అదీకాక బెల్లం ఎక్కువకాలం నిలవవుండదు గాలిలోని నీటి ఆవిరిని తీసుకొని పాకంగా తయారవడం పులిసి దుర్గంధ పూరితంగా తయారవడం జరుగుతోంది. అందుచే కొంచెం ఖరీదుఎక్కువయినా వాడడానికి చక్కగా వుండేది, కావలసినతీపినిచ్చేది, త్వరగా చెడిపోని తీపిపదార్థం మానవ సమాజానికి అవసరమయింది. శాస్త్రజ్ఞులు కృషిచేసి పంచదారను పైన కావలసిన లక్షణాలతో సంతృప్తికరంగా చేయగల్గారు

నిజానికి పంచదార బెల్లాన్నుండే తయారవుతోందని చెప్పాలి చెరకురసంనుండి ముందు బెల్లాన్ని, ఆటు తర్వాత మళ్ళీ బెల్లం నుండి పంచదారను తయారుచేయు ద్వంద్వ విధానం ప్రయాసతోకూడినది కాబట్టి, రెండు అంచెలలో విడివిడిగా చేయడం కంటే, ఒకే మారు, చెరకుగడనుండి పంచదారను ఆధునికంగా తయారు చేస్తున్నారు.

మనకి లభపడే పంచదార బయటకు రావడమంటే ఎంతో పెద్ద విధానం జరిగితేనేగాని రాదు ఈ విధానమంతా ఎలా జరుగుతుందో విపులంగా పరిశీలిద్దాం. చెరకుగడలను ముందు చిన్నచిన్న ముక్కలుగా నరకడానికి, నరికే యంత్రాలదగ్గరకు పంపుతారు, ఆటుతర్వాత ఆ ముక్కలనురోలరుయంత్రాలదగ్గరకు త్రోస్తారు. ఆమధ్యపడినముక్కలను రోలర్లుపిప్పిగానలిపి, చెరకురసాన్ని క్రిందనున్న తొట్టెలలోనికి విడుస్తూ పిప్పిని ముందుకు గెంటివేస్తాయి. కాని యింకా ఆపిప్పిలో అక్కడక్కడ చెరకు రసం అంటిపెట్టుకొని ఉండవచ్చు. అందుచే ఆ పిప్పిపై నీరు జల్లి మళ్ళీ రోలర్లమధ్య నలగగొట్టి దానిలో దాగియున్న చెరకురసాన్ని పూర్తిగా పిండి వట్టిపిప్పిని బయటకు గెంటివేస్తారు. ఆ పనులన్నీ సులభంగా ఆట్టే మానవశ్రమ లేకుండా జరగాలంటే యంత్రాలు

కొండేపూడి శ్రీనివాసరావు

అవసరం. ఆ యంత్రాలు నీటి ఆవిరివల్ల నడుపబడుతాయి. బాయిలర్లలో నీటిని మరుగబెట్టి నీటి ఆవిరి నుత్పత్తిచేయడానికి చెరకు పిప్పినే వంట చెరకుగా వినియోగిస్తారు.

ఆ మాదిరిగా తీసిన చెరకురసాన్ని, రాగి గొట్టాలగుండా 150° F ఉష్ణోగ్రతలో వేడి చేస్తూ ఒక పెద్ద తొట్టిలోనికి పంపుతారు, అక్కడే విప్పత్తి ప్రకారం సున్నం కలుపబడి ఆ తొట్టినుండి మరొక తొట్టిలోనికి పంపబడుతుంది. సున్నం కలుపగానే చెరకురసానికి నీలిరంగు వస్తుంది ఈ రంగు పోవడానికి ఈద్రావకంగుండా గంధకద్వి ఆమ్లజనిదము అని పిలువబడే వాయువు(గంధకమును వేడిచేయగా వచ్చువాయువు) ను పంపుతారు ఆ వాయువు నీలిరంగును విరచి, కొంత అవక్షేపాన్ని క్రిందికి మడ్డిగా తొట్టి అడుగుభాగానికి చేరుస్తుంది. పైన నిర్మలమైన తేట తేరుతుంది ఈ తేటను 210°F ఉష్ణోగ్రతలో వేడిచేస్తూ క్రమంగా ఆద్రావక సాంద్రత (density) ను హెచ్చు చేస్తారు అది పాకంగా తయారవుతుంది దానినే "సిరప్" అంటారు. తర్వాత ఈ "సిరప్"ను పూర్తిగా గాలి తీసివేసిన శూన్యపాత్రలలోనికి పంపుతారు, సిరప్ కొంచెము ఘనరూపం దాల్చుతూంటుంది అక్కడక్కడ పంచదార స్ఫటికరేణువులు కూడ ఏర్పడుతూంటాయి. కాని కొంతపదార్థం ద్రవరూపంలోనే ఉండిపోతుంది. దీనినే "మొలాసిస్" అంటారు అంటే ఆ శూన్యపాత్రలలోనికి పంపబడిన సిరప్ కొంత స్ఫటికరూపంలోను, మరికొంత "మొలాసిస్" గాను కలసి ఉంటుంది. ఈ మిశ్రమాన్ని సెంట్రిఫ్యూగల్ యంత్రాలలోనికి పంపుతారు అవి స్థూపాకార పాత్రలుగా ఉంటూ అమిత వేగంతో తిరుగుతూంటాయి. ఈమిశ్రమపదార్థంఆపాత్రలలోనికి ప్రవేశించగనే పంచదార కణాలుక్రింద, మొలాలిస్ క్రింద వేరుచేయబడుతుంది. పంచదారకణాలు ఆ స్థూపాకార పాత్ర లోపలిభాగంలోని అంచులపై పొరలు పొరలుగా అంటిపెట్టుకొని ఉంటుంది ప్రక్కలనంటి పెట్టుకొన్న పంచదారను ఎప్పటికప్పుడు ప్రోగుచేస్తూంటారు కాని ఈ మాదిరిగావచ్చిన పంచదారలో కొంచెంతడి ఉంటుంది పంచదార కాకుండా మిగిలిన మొలాసిస్‌ను, సిరప్‌లో కలపి మరల మరల శూన్య పాత్రలలోనికి, పంపి దానినుండి ఎంతపంచదార సేకరించగలరో అంతవరకు రాబట్టుతారు

చివర స్థాయిలో తడిగానున్న పంచదారపై సెంట్రి ఫ్యూగల్ యంత్రాలలోనికి వృథాగా పోయే నీటిఆవిరిని పంపి అందులోని నీటిని హరింపచేస్తారు అప్పుడు పొడిపొడిగా తెల్లగా స్ఫటికరూపంలో మెరుస్తూండే పంచదార బయటకు వస్తుంది.

ఇంత పెద్దవిధానం జరిగితేగాని మనకి పంచదార బయటకురాదు. ఈ విధానంవల్ల ఖరీదుపెరిగినా అన్నివిధాలా బెల్లంకన్న శ్రేష్ఠమైన, పంచదారను శాస్త్రజ్ఞులు తయారు చేయగల్గారు. చెరకుగడ సమృద్ధిగా లభించేరోజుల్లో రోజుకు 1500 టన్నుల చెరుకుగడను ఉపయోగించి 1500 బస్తాల పంచదారను, మైసూర్

(మిగతా 24 వ పేజీలో)

నవయుగ పక్షపత్రిక

మన కర్తవ్యం

కాకినాడ విద్యార్థిమహాసభలో మన చిరకాలవాంఛితమయిన 'నవయుగ' మాసపత్రికను నడుపుటకు తీర్మానించాం. యువజన విద్యార్థిసోదరులు కర్తవ్యోన్ముఖులయ్యారు. అచంచల దీక్షతో, అచిరకాలంలో ప్రపంచ యువజనవర్గపు రాకనాటికి ప్రథమ సంచికను ముద్రించాం. దానిని వారికి సమర్పించాం. ఆంధ్ర యువకుల ఆదరాభిమానాలను చూరగొన్న మనపత్రిక రెండు వేలతో ప్రారంభమయి దినదినాభివృద్ధి గాంచింది.

చెడుగుడు, ఉప్పుచెర్రు, ఆసనాలు మొదలగు వ్యాసములను ముద్రించి ఆంధ్ర యువప్రపంచానికి అపారమయిన సేవ చేశాం. తెలుగు పత్రికా ప్రపంచంలో ఇది అపూర్వసాంప్రదాయము. శాస్త్రీయపద్ధతులలో విజ్ఞానవిహీనులయిన ఆంధ్ర ప్రజానీకానికి అతి సులభంగా వారి ఊహాజ్ఞానాని కందుబాటులో నుండునట్లు సరిక్రొత్త శాస్త్రీయ పరిశోధనలను గురించి తెలియజెప్పటము 'నవయుగ'కు గల విశిష్టత. ఐక్యవిద్యార్థి యువజనోద్యమాలే తన ఆశయంగా ఆయాసమస్యలపై విద్యార్థులను యువకులను సంఘటితపర్చ యత్నించింది 'నవయుగ'. ఆర్థిక సౌష్టవంతో ఎట్టిఒడుదుడుకులు లేకుండాసంవత్సరకాలం గడిపింది 'నవయుగ'. ఇదీ 'నవయుగ' ప్రత్యేకత. దానికి గర్వకారణం కూడాను.

కాని నవయుగ గుంటూరు విద్యార్థుల పోరాటం, మతకలహాలలో ఆర్. యస్. యస్. పాత్ర మొదలగు సమస్యలపై ఉద్యమాన్ని సకాలంలో నడుపలేకపోయింది. కారణం? నవయుగ మాసపత్రికగా నెలకొకసారి ప్రచురించడంతో సమస్యలు పాతబడుతున్నాయి. 'నవయుగ' ను పక్ష పత్రికను జేసి యీకొరత తీర్చ దలచాం. మన పత్రిక మార్చినుండి పక్ష పత్రికగా వస్తుంది. శాయశక్తులా విద్యార్థి యువకుల రాజకీయ, వైజ్ఞానిక శారీరకాభివృద్ధికి పాటుబడుతుంది. యుద్ధరంగంలో సేనాపతివలె అనుభవశాలురయిన నాయకుల వ్యాసాలతో ముందు మీ పోరాటమార్గాన్ని సుగమం చేస్తుంది. ఐక్య విద్యార్థి యువజనోద్యమాలకై కృషిచేస్తుంది.

యువకుల అభిమాన మాసపత్రిక 'నవయుగ' కికముందుమాత్ర మభిమానులకేమికొరవ. పోషణ కర్తలందరికీ ఒకవిజ్ఞప్తి. పక్షపత్రిక ఒడుదుడుకులు లేకుండా సాగాలంటే 1500 మంది చందా దారులుగా చేరాలి. చేర్పించాలి. కుల్ఛూరు యువజన సంఘం 25 సంవత్సర చందాలను చేర్పించింది. ఆదర్శాన్ని నెలకొల్పింది. అదేవిధంగా పత్రిక అమ్మకంలోగూడ బాపట్ల, తెనాలి, రేపల్లె, ందిగామ, దివి, నర్సపూరు, తాలూకాల నాదర్శంగా తీసుకొని పనిజేయాలి. ర్నూలుజిల్లా 300 పత్రులనమ్ముచూ ప్రత్యేక స్థానాన్నలంకరించింది. కామ్రేడ్సంతా పై తాలూకాల నాదర్శంగా తీసుకొని ముందుకుసాగాలి. వసూలు ావలసిన పాతబాకీ లన్నిటినీ వెంటనే చెల్లిస్తారని ఆశిస్తున్నాం. చెల్లించాలని హెచ్చరిస్తూ మాసపత్రికగా చివరి సంచికను సమర్పిస్తున్నాం.

1947 వ సంవత్సరానికి 'నవయుగ'

జమాఖర్చులు


★

5790-2-9 ఏజెన్సీలద్వారా			
2060 2-0 చందాదారులద్వారా			
1904-8-3 విరాళాలు			
477-8-0 ప్రకటనలద్వారా			
1961-4-0 అప్పు			
		ప్రింటింగు	3613-12-0
		కాగితము	3492-10-5
		బ్లాకులు	940- 2-6
		టెలిగ్రాములు-తపాలా	802-11-6
		ఆఫీసునిర్మాణము	657- 2-0
		ప్రయాణము	591-11-0
		గ్రంథాలయము	566-12-3
		అలవెన్సులు	544- 6-9
		ఆఫీసు స్టేషనరీ	477-10-0
		అద్దె	194-13-0
		బ్యాంకులో	5- 0-0
		అనామతు	306-13-7
12193-9-0			12193- 9-0

కామ్రేడ్స్

పై చూపిన జమాఖర్చులలోని అప్పును చూచి బాధపడ నక్కరలేదు. చాలాభాగమును కాగితముపై వెచ్చించితిమి అది నిల్వయున్నది. కాగా యీ వత్సరాంతమున మనకు రావలసిన 1800-0-0 ఏజెన్సీ బాకీలు వసూలయితే, యిచ్చిపుచ్చుకొనుటలు పూర్తియైతే తదుపరి మనకు నిల్వగాని అప్పుగాని యుండదు కాని మనకు విరాళాల రూపంలో వచ్చిన దబ్బంతయు ఎస్టాబ్లిష్‌మెంటు, గ్రంథాలయంపై ఖర్చుబెట్టాం. మిగిలిన డబ్బుతో మొదటి మూడుసంచికలపై నష్టాన్ని పూడ్చవలసివచ్చింది- ఇదీమన ఆర్థిక పరిస్థితి. క్రొత్తసంవత్సరానికి కార్యక్రమము నిరాఘాటంగా సాగాలంటే ఏజెన్సీ బాకీలు వెంటనే పంపాలి కామ్రేడ్సందరూ శ్రద్ధతో పనిచేయవలసిందిగా ప్రార్థన.

— మేనేజరు



2 సంవత్సరముల నుండి డ్రిల్లు మాష్టరు లేదు

అర్యా,

తూర్పుగోదావరి జిల్లా, కొత్తపేట డివిజనులో, "పుల్లేటికుర్రు" అను గ్రామమునందు ఒకబోర్డుమిడిల్‌స్కూలును ఇరువది సంవత్సరములక్రితం స్థాపించినారు అప్పటి నుంచి ఇప్పటివరకు 500మంది విద్యార్థులకుతక్కువగాకుండా విద్య నభ్యసించుచున్నారు ఈ స్కూలుకువచ్చు విద్యార్థులలో అధికసంఖ్యాకులు ప్రతిదినం ప్రక్క గ్రామాలనుండి వచ్చి పోతుంటారు. కాని ఈ స్కూలులోవి విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేయుటకు టిఫిన్ షెడ్డు శూన్యం. మండుటెండలో స్కూలు గ్రౌండులో కూర్చొని భోజనము చేయవలసి వస్తుంది ఇక స్కూలుమాష్టర్ల విషయం చూద్దామా అంటే, గత రెండు సంవత్సరముల నుండి స్కూలులో ఏదో ఒకదానికి మాష్టరు సంవత్సరము పొడుగునా లేకపోవడం జరుగుతోంది. గత రెండు సంవత్సరముల నుండి వరుసగా డ్రిల్లుమాష్టరు లేడు. ఈ పై విషయములను గురించి ఈ స్కూలు హెడ్మాష్టరు గారు అనేకసారులు డి. ఇ. ఓ. గారికి, ఇంకా పై అధికారులకు, రిపోర్టులు, మహజర్లు పంపినారు. ఇంతవరకు అధికారులు ఏవిధమైన శ్రద్ధా తీసుకొనలేదు స్కూలులో విద్యార్థులు కూర్చొనుటకు సరైన బల్లలులేవు దేశ పటములుకూడా సరిగా కనపడుటలేదు. ఈ విషయమైకూడా వారు రిపోర్టు చేసినారు కనుక అధికారులు వెంటనే శ్రద్ధతీసుకొనవలెను

ఇట్లు,

పుల్లేటికుర్రు
10.12.47

వక్కలంక భీమేశ్వరశర్మ
(కొత్తపేట తాలూకా యువజన సంఘ అధ్యక్షులు)

(22 వ పేజీ తరువాయి)

సంస్థానంలోవి మాండ్యా పంచదారమిల్లు ఉత్పత్తి చేయగల్గుతోంది.

పైనకొంతద్రవపదార్థం పంచదార కాకుండా మొలాసిస్ రూపంలో మిగిలిపోతుందని తెలుసుకొన్నాం క్రమేపి అది ఘనరూపంలోకి మారుతుంది దీవివి నీటిలో కలిపి బాగామరగబెట్టి, ఆమడ్డివి ఒత్తుడుయంత్రాల (pressing machines) లోవికి పోనిచ్చి బాగా ఒత్తించితే కొంత ద్రావకం వస్తుంది మరికొంత ఘనరూపంలో అచ్చులుఅచ్చులుగా మిగిలిపోతుంది ఆద్రావకాన్నే కొన్నిమార్పులుచేసి పులియబెట్టి సారా, తదితర మద్య సార పానీయాలు, తయారుచేస్తారు ఆ అచ్చులను, మైనం తయారుచేయడానికి, బూటుపాలిష్ తయారుచేయడానికి, చెరుకుతోటలకు ఎరువుగా వాడడానికికూడా ఉపయోగిస్తారు మనశాస్త్రజ్ఞులు ఆఖరకు చెరకుపిప్పనికూడ వృధాపోనీయక ప్రతిదానిలోనుండి ఏదోఒక పదార్థాన్నిఉత్పత్తిచేస్తూ విజ్ఞానాన్ని ముందుకుతీసుకుపోతున్నారనేదానికి ఈపంచదార ఉత్పత్తి ఒక నిదర్శనం.

గ్రంథసమీక్ష

గెలుపుమనదే (కథల సంపుటి)


రచయిత:

శ్రీ పచ్చా దుర్గాప్రసాదరావు

కారేపల్లి గేటు

కారేపల్లి స్టేషను, యస్ యస్ రైల్వే

వెల: అర్థరూపాయి



ఇందులో మొత్తం 7 కథలు. 'గెలుపు మనదే', 'పన్నులుఇవ్వం','గూండాలరాజ్యం', 'రెండు జండాలు', 'వడిశాల' ఈ అయిదు కథలూ సంస్థాన ప్రజాపోరాటాన్ని చిత్రించేవి. అన్నిట్లోనూ గోపీచందు అనుకరణ పూర్తిగా కనిపిస్తుంది. 'వడిశాల" ఉత్తేజకరంగా ఉంది. 'కవిదరిద్రుడు' అన్న కథలో నిరాశ తప్ప విశేషంలేదు. 'బియ్యం గింజలు' అబ్బాస్ కథకు అనువాదం. స్వతంత్ర రచనలాగా సాఫీగా నడిచింది సంస్థాన ప్రజాపోరాటాలపై చక్కటి కథలను ఆంధ్రదేశానికి అందించిన దుర్గాప్రసాదరావుగారు అభినందనీయులు ప్రతిఒక్కరూ చదవవలసిన పుస్తకం 'గెలుపు మనదే'

ప్రకృతి వైద్యము

శ్రీ యోగాశ్రమము

మునులతోట (మోర్తోట)

తాలూకా - గుంటూరు జిల్లా.

ఆరోగ్య ప్రభాకరం

దొరుకు చోటు:

శ్రీ రాఘవేంద్ర యోగీశ్వరులు

యోగాశ్రమము — మునులతోట

పై పుస్తకం అణాబిళ్ళ పంపిన ప్రతివారికీ ఉచితంగా పంపబడును.

స్వీకారం

డాక్టర్ చికిత్స

రచన: శ్రీమాన్ దీవి కృష్ణభట్టాచార్యులు

వెల: 1—0—0

కాపీలకు—

శ్రీ విఖనస గ్రంథమాల,
ఎడ్లపల్లి పోష్టు,
(వయా) తెనాలి.
గుంటూరుజిల్లా.

మీరు ఈ పుస్తకాలు చదివారా?

చ ద వ క పో తే

వెంటనే కొని చదవండి.

జాతీయ, అంతర్జాతీయ, రాజకీయాలు ఎలా ఉన్నాయి వాటిపరిస్థితిని తెలుసుకోవాలంటే తప్పక చదవవలసిన పుస్తకాలు

ప్రజాతంత్ర సంఘటనకు (సి. సి. తీర్మానం)	0- 1-0
అంతర్జాతీయ రాజకీయాలు	0-10-0
సామ్రాజ్యవాదం దోపిడీల నూతనరూపం	0-10-0
పెట్టుబడిదారీ విధానంలో సంక్షోభం	0- 8-0
మా-సీ-యాంగు ఉపదేశాలు	0 -8-0
యుద్ధానంతర ప్రపంచస్థితి	0 -4-0
భారతదేశ పరిస్థితి	0 -4-0
ప్రజాతంత్ర సంఘటన	0 -4-0
యుద్ధానంతరం బానిసదేశాల పరిస్థితి	0 -2-0
మన ఆర్థికదుస్థితికి మూలకారణం	0 -4-0
చీనా ప్రస్తుతపరిస్థితి	0 -4-0
ఆత్మ విమర్శ (థోరే)	0 -1-0

మీ ఆర్డర్లు పంపండి

పోష్టేజీవేరు

మేనేజరు :

ప్రజాశక్తి ప్రచురణాలయం, బెజవాడ

'నవయుగ'

ప్రకటన రేట్లు

కవరు 4వ పేజీ	రు	150-0-0
కవరు 2,3 పేజీలు		100-0-0
లోపల పేజీ		75-0-0
కాలం అంగుళం		3-0-0

'నవయుగ'

పక్షపత్రిక చందా వివరాలు

సంవత్సరచందా	రు	4-0-0
అర్ధసంవత్సరచందా		2-0-0
మూడు నెలలచందా		1-0-0
విడికాపీ		0-3-0

Printed and Edited by S. V. NARASAIAH at Prajasakti Press, Bezwada
Published by K Advita Parabrahma Sastri, B.A. from Navayuga office, Main Road, Kottapeta, Guntur.